# భారత శక్తి®
తెలుగు దినపత్రిక


## సీఎం రేవంత్‌రెడ్డి 50సార్లు ఢిల్లీకి వెళ్లారు.. రాష్ట్రానికి ఏం ప్రయోజనం?: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనల వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనం ఉందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. "20 నెలల పదవీకాలంలో రేవంత్‌రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లారు. తెలంగాణకు సాధించిందేమీ లేదు.. ఉత్త మాటలు తప్ప. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు" అని 'ఎక్స్' వేదికగా కేటీఆర్ విమర్శలు చేశారు. ఈరోజు ఉదయం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి చెందిన న్యాయ, మానవ వనరులు, ఆర్‌జీఐ విభాగం నిర్వహించే వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు.


సంపుటి: 20 సంచిక:48 హైదరాబాద్, శనివారం, 2 ఆగస్టు 2025 పేజీలు: 12 వెల: 1.00


## నేటి భారతం...

ఎప్పుడైనా ఎక్కడైనా అనుభవం నేర్పే
పాఠాలకు విలువ ఎక్కువ ఉంటుంది..
అదే విధంగా ఒకరు ఆచరిస్తూ ఆ విషయాలను
చెబితే అవి చాలా గొప్పగా ఉంటాయి..
అలాంటి వాటికి ఎక్కువ ఆదరణ ఉంటుంది..
మీరెప్పుడైనా ఇష్టపడి ఏదైనా పని చేశారనుకోండి
ఆ పనుల్లో విజయం అద్భుతంగా ఉంటుంది..
ఇక ఎప్పుడూ ఎదుటివారిలో లోపాలను
వెదక్కుండా వారిలో నెలకొని ఉన్న మంచిని
మాత్రమే చూశామనుకోండి.. ప్రతి వ్యక్తిలోనూ
దైవత్వం గోచరిస్తుంది.. అలాగే మీ జీవితం కూడా
ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా ప్రశాంతంగా
గడచిపోతుంది.. ఒక్కసారి ఆలోచించండి..

– బోయినపల్లి రమణా రావు
సీనియర్ జర్నలిస్ట్..

# మధ్య తరగతి, పేద ప్రజలకు గుదిబండగా ధరలు..



- చాలీ చాలని సంపాదన. పెరుగుతున్న ధరలతో యాతన..
- ఎందుకు ధరలు పెరుగుతున్నాయో తెలియని అయోమయం..
- అర్థాకలితో పూట గడుపుతున్నామంటూ ఆవేదన..
- అప్పులు చేసైనా సరే సరుకులు కొనక తప్పని పరిస్థితి..
- జీతంతో జేబులు కూడా నిండటంలేదు.. ధరలు అందడం లేదు..
- ఎక్కడ చూసినా ఇవే చర్చలు.. ఎటూ తప్పించుకోలేని అంశాలు..
- ఒక సామాన్య ఇల్లాలిని కదిలిస్తే కన్నీటి గాథలే కనిపిస్తాయి..
- ధరల పెరుగుదలతో పాటు నకిలీ వస్తువులు మరింత దెబ్బ తీస్తున్నాయి..
- పెరగడం అన్నది కామన్ పాయింట్ గా మారిపోవడం దేనికి సంకేతం..?
- ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ అందిస్తున్న ప్రత్యేక కథనం..

ఆకలి, చిన్న చిన్న అవసరాలు.. వీటిని తప్పించుకోలేము.. అలాగని వదిలేయలేము.. సగటు మనిషి జీవన యాత్రలో ఇవి సర్వసాధారం అయిపోయాయి.. నిత్యావసరం మోయలేని భారమైపోయి కుంగదీస్తోంది.. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ధరలు తగ్గుతాయేమో అని ఆశగా ఎదురు చూడటం.. నిరాశకు గురి అవడం సామాన్యుల వంతు అవుతోంది.. ఓట్లు వేయడం తప్ప ఎందుకూ పనికిరాని వాళ్ళగా మిగిలిపోతూనే ఉన్నారు.. ఈ పరిస్థితుల్లో మార్పులు వస్తాయో రావో తెలియదు కానీ మధ్య తరగతి, పేదవారి పరితిత్తుల్లో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు..



12లో



## కేసీఆర్, హరీశ్‌రావు ఒప్పందాల కారణంగానే బనకచర్ల: మహేశ్‌కుమార్ గౌడ్

జోగిపేట: భారత రాష్ట్ర సమితి నేతలు కేసీఆర్, హరీశ్‌రావు గత ప్రభుత్వంలో ఏపీతో చేసుకున్న ఒప్పందాల కారణంగానే బనకచర్ల ప్రాజెక్టు తెరపైకి వచ్చిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో రెండో రోజు జనహిత పాదయాత్ర కొనసాగుతోంది. ఉదయం జోగిపేట డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్‌తో కవితకు ఎలాంటి సంబంధం లేదని.. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రవేశపెట్టి, దాన్ని అవలంబించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని చెప్పారు. దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా కులసర్వే జరిగింది తెలంగాణలో మాత్రమేనన్నారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కారణంగానే అది సాధ్యమైందని పేర్కొన్నారు.




## తలసాని మాజీ ఓఎస్డీ ఇంట్లో ఈడీకి కీలక సమాచారం లభ్యం
## 200కి పైగా బెట్టింగ్ యాప్స్ ఖాతాలతో లావాదేవీలు
## కొల్లగొట్టిన సొమ్మును కిక్‌బ్యాక్స్ రూపంలో పంచుకున్నట్లు ఆధారాలు

హైదరాబాద్: తెలంగాణలో గొర్రెల కుంభకోణం విలువ అంతకంతకూ పెరిగిపోతోంది. సుమారు రూ.700 కోట్ల నిధులను కొల్లగొట్టినట్లు తొలుత ఏసీబీ దర్యాప్తులో అంచనాకు రాగా.. నిందితులు రూ.వెయ్యి కోట్లకు పైగానే స్వాహా చేసినట్లు తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో వెల్లడైంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అప్పట్లో ఓఎస్డీగా పనిచేసిన కల్యాణ్‌కుమార్ ఇంటితోపాటు మరో ఎనిమిది ప్రాంతాల్లో బుధవారం జరిపిన సోదాల్లో తమకు లభించిన కీలకాధారాలను బట్టి ఇలా నిర్ధారణకు వచ్చినట్లు ఈడీ శుక్రవారం ప్రకటించింది. ఆ రోజు కల్యాణ్‌కుమార్ ఇంటితోపాటు కొంతమంది లబ్ధిదారులు, దళారుల ఇళ్లల్లో సోదాలు జరిపి 200కి పైగా బ్యాంకు ఖాతాలకు సంబంధించిన చెక్కుబుక్కులు, పాస్‌బుక్కులు, డెబిట్‌కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. ఇవన్నీ డమ్మీ (నకిలీ), మ్యూల్ (కమీషన్ కోసం తెరిచినవి) ఖాతాలుగా గుర్తించారు. వీటన్నిటిలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీలను గుర్తించడం కలకలం రేపుతోంది. అలాగే 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని ఈ కుంభకోణంలో లావాదేవీల కోసం వినియోగించినట్లు గుర్తించారు.

ఏడు జిల్లాల్లోనే రూ.253.93 కోట్లు స్వాహా

షీప్ రేరింగ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ఎస్ఆర్‌డీఎస్)లో భాగంగా తాను

12లో



## కమ్యూనిస్టుల సహకారం ఇలాగే కొనసాగాలి

హైదరాబాద్: భవిష్యత్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పోరాటంలో ఎర్రజెండా కనిపించాలని.. అప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టుల పోరాటాలు తోడ్పడ్డాయని గుర్తు చేసుకున్నారు. కమ్యూనిస్టులు ఉప్పులాంటివారని, ఉప్పులేని వంట రుచి ఉండదని ముఖ్యమంత్రి అన్నారు. ఆలోచన మీది..పోరాటం మీది..అధికారం మాదంటూ సీఎం ఛలోక్తి విసిరారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక 10వ వార్షికోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.




హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గం అనుమతి లేదని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని కేంద్ర జలసంఘం చెప్పడం వల్లే మేడిగడ్డ వద్దకు మార్చారనేది వాస్తవం కాదని, జలసంఘం నీటి లభ్యత లేదని చెప్పలేదని.. ముందుగానే ఓ నిర్ణయానికి వచ్చి మేడిగడ్డ నుంచి నీటిని మళ్లించేలా ప్రాజెక్టును రూపొందించారని కూడా పేర్కొన్నట్లు తెలిసింది. అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రోద్బలంతోనే అధికారులు బ్యారేజీల నిర్మాణ స్థలం సహా అన్ని అంశాలను అమలు చేశారని వివరంగా పేర్కొన్నట్లు సమాచారం. తుమ్మిడిహెట్టి నుంచి మార్చడం, నీటి లభ్యత అంశంలో అప్పటి కేంద్ర జలశక్తిశాఖ మంత్రి ఉమాభారతి రాసిన లేఖ సహా అనేక అంశాలను నివేదికలో ప్రస్తావించినట్లు తెలిసింది.

బ్యారేజీల నిర్మాణం మార్పుతో పాటు అనేక అంశాలు ప్రభుత్వ నిర్ణయాలుగా కాకుండా.. వ్యక్తిగతంగానే అమలు చేసినట్లుగా ఉందని ప్రస్తావించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చడం, అంచనాల పెంపు గురించి కూడా కమిషన్ నివేదికలో సవివరంగా పేర్కొన్నట్లు తెలిసింది.

మేడిగడ్డ బ్యారేజి కుంగి.. ఏడో బ్లాక్ పియర్స్ దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ ఏర్పడిన నేపథ్యంలో.. దీనిపై విచారణకు 2024 మార్చిలో ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గురువారం తన నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నివేదికను ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం అందజేశారు.

విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. బ్యారేజీలకు వాప్కోస్ సంస్థ డీపీఆర్ తయారు చేయడం నుంచి నిర్మాణం పూర్తయ్యే వరకు అనేక వైఫల్యాలు చోటుచేసుకున్నాయని కమిషన్ నివేదికలో ప్రస్తావించినట్లు తెలిసింది.

12లో

భారత శక్తి

# ఆపరేషన్ సింధూర్

## ఎవరు పాస్... ఎవరు ఫెయిల్

పహేల్గాం లో ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించాయి. ఆపరేషన్ సింధూర్ అని పేరుతో నిర్వహించిన ఈ దాడులతో పాకిస్తాన్ దాదాపు కాళ్ళ బేరానికి వచ్చింది. అయితే ఈ విషయంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి ఈ ఆపరేషన్ ఈ విధంగా నిర్వహించారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిబిరాలను దాడి చేసే సందర్భంగా పాకిస్తాన్ ఈ విధంగా స్పందించింది, అందుకు భారత్ ఎలా వాటిని తిప్పికొట్టిందనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. అయితే కానీ ఈ విషయంలో లోక్ సభలో లోతుగా చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టడం చర్చకు దారితీసింది. ఈ విషయంలో కాంగ్రెస్ ఆ ఆపరేషన్ కు సంబంధించి వివరాలను అడగడం లో తప్పేమీ లేదు. కానీ బహిరంగంగా ఈ విషయంపై చర్చించాలని పట్టుపట్టడం బీజేపీని ఇరుకున పెట్టాలని చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. నరేంద్ర మోడీ నూటిగా మాట్లాడుతారు. ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతారు. అవసరమైతే లోతైన విషయాలను బయటకు తీసి.. గత పరిణామాలను ప్రజల ముందు ఉంచుతారు. తద్వారా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తారు. అయితే అలాంటి మోడీ ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరు.. మాట్లాడిన తీరు ప్రతిపక్షాలకు ఆయాచితమైన వరం లాగా మారిందని విశ్లేషకులు అంటున్నారు. పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిగింది. ఈ చర్చలో పాకిస్తాన్ దేశాన్ని.. ప్రతిపక్షాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం యుద్ధంలో ఓడిపోయిందంటే కొంతమందికి బాధ కలుగుతుందని ప్రధాని ఆరోపించారు. దేశ ప్రజల ముందు ప్రతిపక్ష పార్టీ నాయకులు పాకిస్తాన్ దేశానికి వత్తాసు పలుకుతున్నారు అనే దిశగా సంకేతాలు ఇచ్చారు. కానీ నరేంద్ర మోడీ మాట్లాడిన తీరును చూస్తే వేరే విధంగా ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రాజెక్ట్ చేసుకోలేకపోతోంది. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చ జరిగినప్పుడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వేరువేరుగా కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. "యుద్ధాన్ని ఆపానని శ్వేత దేశం అధ్యక్షుడు చెబుతున్నారు. యుద్ధం ఎవరి ప్రమేయం వల్ల ఆపలేదని మీరు అంటున్నారు. అలాంటప్పుడు శ్వేత దేశ అధ్యక్షుడిని అబద్దాలకోరు అని చెప్పవచ్చు కదా. ఈ పార్లమెంట్ వేదిక ముందు మీరు ఆ ప్రకటన చేస్తే దేశ ప్రజలు సంతోషిస్తారు కదా. దేశ ప్రధాని ఎటువంటి షరతులకు లొంగలేదని భావిస్తారు కదా. పైగా ఇటువంటి బలమైన నేత ప్రధానమంత్రిగా ఉండడాన్ని గొప్పగా అనుకుంటారు కదా.." అని రాహుల్, ప్రియాంక వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రతిపక్షాలను విమర్శించడంలో.. పాకిస్తాన్ దేశాన్ని దుయ్యబట్టడంలో విజయవంతమైన ప్రధాని.. రాహుల్, ప్రియాంక అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. పైగా యుద్ధాన్ని మధ్యలో ఆపిన ప్రధానిగా ఆయన అపకీర్తి మూటకటుకున్నారు.. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీని మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.. ఇందిరా గాంధీ ధైర్యంలో 50 శాతం వంతు ఉంటే.. యుద్ధాన్ని నరేంద్ర మోడీ మధ్యలో ఆపే వారు కాదని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని ప్రధాని.. ఉగ్రవాదం పై పోరులో చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం కూడా భారత్ ను అడ్డుకోలేదని వ్యాఖ్యానించడం విశేషం. అమెరికా ఉపాధ్యక్షుడు మే 9న తనకు ఫోన్ చేశారని.. పాకిస్తాన్ అతిపెద్ద దాడి చేస్తుందని హెచ్చరించారని.. ఒకవేళ అలాంటి దాడికి వారు దిగితే మా చర్య తీవ్రంగా ఉంటుందని చెప్పానని మోడీ వివరించారు.. రాహుల్ గాంధీ విమర్శించారని, ప్రియాంక గాంధీ ప్రశ్నించారని కాదు గాని.. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని ఒక క్లారిటీ ఇస్తే దేశ ప్రజలకు కూడా మరింత స్పష్టత వచ్చేది. ఈ విషయంలో ప్రధాని ఎందుకనో అసలు విషయం దాస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు..ఈ ఆపరేషన్ లో భారత్ పై కూడా పాకిస్తాన్ ఎదురుదాడి చేసి జెట్ ఫైటర్స్ ను కూల్చివేసినట్లు ప్రచారం చేసుకోవడం సర్వసాధారణమే. అయితే ఎన్ని జెట్ ఫైటర్స్ మనం కోల్పోవాల్సి వచ్చింది, ఈ విషయంలో ట్రంప్ ఎందుకు జోక్యం కల్పించుకోవాల్సి వచ్చింది. ఆపరేషన్ ను ఆపేయాలని ట్రంప్ అన్న వెంటనే ఎందుకు ఆపాల్సివచ్చిందనే విషయాలపై వివరాలు తెలియచేయాలని కాంగ్రెస్ సభలో కోరింది. ఈ ఆపరేషన్ తో చావుదెబ్బ తిన్న పాకిస్తాన్ ఇంకా ఒకటి, రెండు రోజులు యుద్ధం ఇలాగే కొనసాగితే తాము నామరూపాలు లేకుండా పోతామని గ్రహించి అమెరికా శరణు వేడినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ట్రంప్ ఇక ఆపరేషన్ ఆపివేయాలని ప్రధానిని కోరడం ఆ సమయంలోనే యుద్ధ విరమణ ప్రకటించడంతో ట్రంప్ కోరిక మేరకే యద్ధం ఆపారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని, భారత్ పై ట్రంప్ ఆధిపత్యం ఏంటనే ప్రశ్న కూడా ఉత్పన్నమయ్యింది. ట్రంప్ చేయమంటే యుద్ధం చేయడం, ఆపమంటే ఆపివేయడంలో ఆంతర్యం ఏమిటని కూడా చర్చ జరిగింది. చేయాలనుకున్న ఆపరేషన్ పూర్తిగా చేయకుండానే యుద్ధ విరమణ చేయడంపై కూడా అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఇన్ కెమెరా లో చర్చిస్తే సరిపోతుందిదేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి విషయాలపైలోక్ సభలోబహిరంగంగా కాకుండా అంతర్గత సమావేశం నిర్వహించి, ఇన్ కెమెరా లో చర్చిస్తే తప్పేమీ లేదు.

# నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి

నెల్లూరు, ఆగస్టు1, (



ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకూ ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్థులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ అలిగేషన్స్ చేస్తున్నారు ఎంపీ గారు నొచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్థబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారు. వైసీపీలో ఒకనాటి ప్రత్యర్థులంతా ఇప్పుడు ఆయనకు ఎదురు నిలిచి సవాల్ చేస్తుండటంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఎంపీ గారు..పెద్ద డెసిషనే తీసుకున్నారట. అలిగేషన్స్ ఎక్కువైపోవడంతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 400 కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ఆలోచనను విరమించుకున్నట్లు ప్రకటించారు. 400 కోట్ల రూపాయల పెట్టుబడితో క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నానని, ప్రభుత్వాన్ని అనుమతులు అడిగానని చెప్పుకొచ్చారు. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నట్లు చెప్తున్నారు. సొంత డబ్బుతో సేవ చేస్తుంటే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటున్న ఆయన..ఎవరన్నా ఆసక్తి ఉన్న వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టాలని వస్తే వారికి సహకరిస్తానంటున్నారు. అంతేకాదు క్వార్జ్ అంశంలోకి తనను లాగితే వాళ్ళ ఖర్మకి వదిలేస్తున్నా అని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మాటలు పడలేకే క్వార్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు ప్రకటించేశారు. వేమిరెడ్డి ఒక్కసారి గరం గరమై..నో బిజినెస్ అంటూ చేసిన వ్యాఖ్యలు సెన్సేషన్ అవుతున్నాయి. ఆయన స్వపక్షంలోని ఎదుటి పక్షంలోని ప్రత్యర్థులు అందరికీ ఒకే మాటతో జవాబు చెప్పారా అన్న చర్చ సాగుతోంది. ఏ పార్టీతో సంబంధం లేకుండా బిజినెస్ చేసినప్పుడు అంతా బానే ఉంటుంది. ఏదైనా ఒక పార్టీకి దగ్గరగా ఉన్నప్పుడు లేక ఏదైనా ఓ పార్టీలో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నప్పుడే సమస్య వచ్చి పడుతుంది. వేమిరెడ్డికి ఎంత మంచి వ్యాపారవేత్త అని పేరున్నా..సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తింపు ఉన్నా.. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రతిపక్షాల ఆరోపణలు కామన్. వైసీపీలోఉన్నప్పుడు టీడీపీ ఆయనను టార్గెట్ చేయొచ్చు. ఇప్పుడు ఆయన టీడీపీలో ఉన్నారు కాబట్టి వేమిరెడ్డి టార్గెట్‌గా వైసీపీ ఆరోపణలు చేస్తుంది. కానీ వేమిరెడ్డి టీడీపీ ఎంపీగా ఉంటూ..తనపై వస్తున్న ఆరోపణలు తట్టుకోకపోవడం చర్చకు దారితీస్తోంది. వ్యాపారవేత్తగా ఉన్నప్పుడు అన్ని పార్టీలతో మంచి రిలేషన్స్ ఉంటాయి. కానీ రాజకీయ రంగు అంటించుకుంటేనే విమర్శలు, ఆరోపణలు కామన్. జన్యూన్‌గా క్వార్జ్ ఫ్యాక్టరీతో ప్రజలకు ఉపాధి కల్పించాలనుకున్నా..వైసీపీ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పే ప్రయత్నం చేయొచ్చు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆలోచనే విరమించుకోవడంతో.. ఎంపీగారు ఇంత సెన్సిటీవ్ అయితే ఎలా అని చర్చించుకుంటున్నారట పబ్లిక్. ఆరోపిస్తుంది ప్రతిపక్షమైనా నమ్మాల్సింది ప్రజలు కదా ఈ చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వేమిరెడ్డి క్వార్జ్ బిజినెస్‌కు గుడ్‌బై చెప్పడం మాత్రం అటు ప్రతిపక్షంలో..ఇటు అధికార కూటమితో పాటు ప్రజల్లోనూ చర్చకు దారితీస్తోంది.

# కమలం వైపు ..వైసీపీ నేతలు

విజయవాడ, ఆగస్టు1,



రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్డి బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయననే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేతలంతా బిజెపిలోకి క్యూ కడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహితుల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోందిప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓ 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ. ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే ఏపీలో ఒకేసారి రాజకీయ ప్రకంపన రేగే అవకాశం కనిపిస్తోంది.

# ఆ రోడ్లకు మహర్ధశ

ఏలూరు, ఆగస్టు1,

ఆంధ్రప్రదేశ్‌లో ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణ అంచనా వ్యయం రూ.2500 కోట్లకు చేరింది. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో అంచనాలు పెరిగాయి. రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. పాలకొల్లు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎత్తును పెంచారు. కొత్త అంచనాలతో డీపీఆర్ సిద్ధమవుతోంది. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు. మార్చిలోపు ఆమోదం రాకుంటే ప్రతిపాదన మొదటికి వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన నేషనల్ హైవే నిర్మాణానికి అంచనాలు పెరిగాయి. ఆకివీడు - దిగమర్రు మధ్య జాతీయ రహదారిని నిర్మించడానికి గతంలో రూ.2400 కోట్లు అనుకున్నారు.. ఇప్పుడు ఆ మొత్తాన్ని పెంచారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో పెరిగిన అంచనాలకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. హైవే నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు.. దానిని నాలుగు లేన్లుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అంచనాలు పెరిగాయంటున్నారు. ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి ప్రాజెక్టుకు గతంలో రూ.2400 కోట్లతో అంచనాలు వేయగా.. తాజాగా మరో రూ.100 కోట్లు పెరిగింది. దీంతో కొత్త అంచనాలతో డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక) మళ్లీ సిద్ధం చేస్తున్నారు. ఆకివీడు, కాళ్ల, భీమవరం రూరల్ మండలాల మీదుగా ఈ హైవే కొత్త అలైన్‌మెంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవేలో పాలకొల్లు వద్ద ఆర్‌వోబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) నిర్మించాల్సి ఉంటుంది.. మొదట ఏడు మీటర్ల ఎత్తులో ఆర్‌వోబి అనుకున్నారు.. కానీ కొత్త నిబంధనల ప్రకారం 8 మీటర్లు ఉండాలని కేంద్రం చెప్పింది. అందుకే దాన్ని సరిచేసి కొత్తగా డీపీఆర్ పంపారు. అంతేకాదు ఈ హైవేకు సంబంధించి సిమెంట్, స్టీలు, మెటల్, కూలీల ఖర్చులను లెక్కిస్తున్నారు.. ధరలు పెరగడంతో వాటిని బట్టి కొత్త అంచనాలు వేస్తున్నారు. అలాగే కేంద్రం కొత్తగా కొన్ని మార్పులు చెప్పడంతో అంచనా వ్యయం పెరిగింది. ఈ క్రమంలో వ్యయం రూ.2500 కోట్లకు పెరిగింది. ఈ మేరకు మరో వారంలో కొత్త ఆఖఖీను కేంద్రానికి పంపనున్నారు. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు.. ఒకవేళ మార్చిలోపు టెండర్లకు ఆమోదం రాకపోతే, ఈ ప్రతిపాదన మొదటికి వస్తుంది అంటున్నారు. వాస్తవానికి ఈ హైవేను రెండు లైన్లుగా నిర్మించాలని భావించారు.. కానీ ఆ తర్వాత నాలుగు లైన్లుగా విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొత్త ఆఖఖీ ఆమోదంపై కేంద్రమంత్రి వర్మ దృష్టి పెడతారని భావిస్తున్నారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా నివేదికలో మార్పులు చేసి పంపుతున్నారు.

# భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

జయశంకర్ భూపాలపల్లి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు క్యాంపు కార్యాలయం లోపల బర్ల మందను తోలి కాపరి కురాకుల ఓదెలు, లలిత దంపతులు మందు డబ్బా తొ నిరసన వ్యక్తం చేసారు. మజ్దూర్ నగర్ లో తమకున్న 8 గుంటల భూమిలో ఎమ్మెల్యే సీసీ రోడ్డు పోయిస్తున్నారని క్యాంపు ఆఫీసులో బర్ల మందతొ ఆందోళన చేసారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకొని బర్ల ను బయటకు పంపి కురాకుల ఓదెలు దంపతులను అదుపులోకి తీసుకున్నారు.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నా స్పీకర్ నిర్ణయాన్ని గౌరవిస్తాం


హన్మకొండ

సుప్రీం కోర్టు ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ఇచ్చిన తీర్పు పై స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. మూడు నెలల లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంపై స్పీకర్ గారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని మేమంతా వేచి చూస్తున్నారు. ఉప ఎన్నికలు వస్తాయా...రావా అని నిర్ణయించాల్సింది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా. బిఆర్ఎస్ పార్టీనో కేటీఆర్ ఓ కాదు. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కు మంత్రి పదవులు ఇచ్చి పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించింది బిఆర్ఎస్ పార్టీనే. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్న గౌరవిస్తామని అన్నారు

# జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య. జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య ఆగస్ట్ 02, 1878లో కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రులో ఆయన జన్మించారు. బొంబాయిలో సైనిక శిక్షణ పొంది ఆఫ్రికా వెళ్లారు. బోయరు యుద్ధంలో పాల్గొని తిరిగి వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్తాన్ పర్యటించారు. 1911-44 వరకు బందరు జాతీయ కళాశాలలో అధ్యా పకునిగా పనిచేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో భూ గర్భ శాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమా పొందారు. 1924 నుండి 1944 వరకు నెల్లూరులో ఉండి మైకా గురించి పరిశోధనలు చేశారు. బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గురించి 'తల్లిరాయి' అనే పుస్తకం రాశారు. 1916లో 'భారతదేశమునకు ఒక జాతీయ పతాకం' అనే గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారు. 1921లో బెజవాడ అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ ఆదేశానుసారం త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తు చేర్చారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచనమేరకు రాట్నం స్థానంలో అశోకచక్రం చేర్చబడింది. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. ఆఖరికి ధర్మచక్రంతో కూడిన త్రివర్ణ




పతాకాన్ని 22 జూలై, 1948న జాతీయ పతాకంగా భారత జాతి స్వీకరించింది. ఏప్రిల్ 13, 1936 నాటి 'యంగ్ ఇండియా' పత్రికలో గాంధీజీ పింగళి వెంకయ్య ని ప్రత్యేకంగా ప్రశంసించారు. మన జాతీయ పతాకం' పేరుతో యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ రాసిన మాటలు ప్రత్యేకమైనవి. "మన జాతీయ జెండా కోసం త్యాగం చేసేందుకు మనం సిద్ధంగా ఉన్నాం. మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో పనిచేస్తున్న పింగళి వెంకయ్య ఒక పుస్తకం ప్రచురించారు. అందులో వివిధ దేశాల జెండాల నమూనాలు ఉన్నాయి. అలాగే మన జాతీయ పతాకం నమూనా ఎలా ఉండాలో కూడా ఆయన సూచించారు. జాతీయ పతాకాన్ని ఖరారు చేయడానికి కాంగ్రెస్ సభలలో ఆయన పడిన శ్రమ, తపనలకు నేను అభినందిస్తున్నాను. నేను విజయవాడ వెళ్లినప్పుడు ఆకుపచ్చ, ఎరుపు ? ఆ రెండు రంగులతో పతాకాన్ని రూపొందించవలసిందని వెంకయ్య కు సూచించాను. పతాకం మధ్యలో ధర్మచక్రం ఉండాలని కూడా సూచించాను. తరువాత మూడు గంటలలోనే వెంకయ్య పతాకం తెచ్చి ఇచ్చారు. తరువాత తెలుపు రంగు కూడా చేర్చాలని భావించాం. ఎందుకంటే ఆ రంగు మన సత్య సంధతకీ, అహింసకీ ప్రతీకగా ఉంటుంది." అని గాంధీజీ తన పత్రికలో రాశారు. 1963, జూలై 4 న వెంకయ్య దివంగతుడయ్యాడు. కన్నుమూసేముందు అతను చివరి కోరికను వెల్లడిస్తూ "నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక" అన్నాడు. నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపిన మనిషి పింగళి వెంకయ్య.

# తాండూర్ ఐకేపీ ఎపిఎం బాధ్యతలు చేపట్టిన శ్యామల

తాండూర్;

తాండూర్ మండలంలో ఐకేపీనూతన ఎపిఎం గా గుర్రం శ్యామల గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె బెల్లంపల్లి నుంచి బదిలీపై తాండూర్ కు వచ్చారు. ఇంతకుముందు తాండూర్ లో పనిచేసిన పోమా నాయక్ ఆసిఫాబాదు బదిలీ అయ్యారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఐకేపీ సిబ్బంది గుర్రం శ్యామల కు అభినందనలు తెలియజేశారు. తాను బృందంతో కలసి శ్రేయస్సు కోసం పని చేస్తానని ఈ సందర్భంగా శ్యామల తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు లో ఊరట లభించింది. సిఎం రేవంత్ పై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పెట్టిన కేసును హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లపై సీఎం రేవంత్ చేసిన వాఖ్యల పై గురించి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి స్పెషల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఆ కేసును కొట్టివేయాలని హైకోర్టులో సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. రేవంత్ క్వాష్ పిటిషన్ కు హైకోర్టు అనుమతినిచ్చింది.

# మంథని నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ఆయన లక్ష్యం

## -నేడు మంథని నియోజకవర్గంలో పర్యటించనున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రమంథని నియోజకవర్గంలోని గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పనిచేస్తున్నారు.ఆ దిశగా చర్యలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. మంథని నియోజకవర్గంలోని పలు మండలాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, భూమి పూజలు చేసేందుకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం మంథని నియోజకవర్గంలో పర్యటించనున్నారు.ఆయన రాక సందర్భంగా మంథని నియోజక వర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో, పెద్దపెల్లి జిల్లా మంథని, కమాన్పూర్ మండలాల్లో ప్రభుత్వ యంత్రాంగం తగు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం మంత్రి శ్రీధర్ బాబు పర్యటన వివరాలను విడుదల చేసింది. శనివారం ఉదయం 8 గంటలకు మలహర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ,20 లక్షలకు నిధులతో నిర్మించిన నూతన గ్రంధాలయం భవనాన్ని, 15 లక్షలతో సిసి రోడ్లను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేయనున్నారు అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత ఉదయం 9గంటలకు మంథని మండలంలోని ఎగ్లాస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా 2కోట్ల 70 లక్షలతో నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9-30 నిమి..లకు మంథని మున్సిపాలిటీ పరిధిలో 6 కోట్ల 70 లక్షలతో నిర్మించిన మంథని పెట్రోల్ బంక్ ఏరియా, పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డు నూతనంగానే నెలకొల్పబడిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవము చేయనున్నారు. ఉదయం 10 గంటలకు సింగరేణి సిఎస్ఆర్ కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్స్ మెటీరియల్స్ ను పట్టణంలోని ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంత్రి గారి చేతుల మీదుగా అందజేయనున్నారు. అటవీ శాఖ మరియు మునిసిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఉదయం 10-30నిమి..లకు మంథని మండల పరిషత్ కార్యాలయం వద్ద నమూనా ఇందిరమ్మ ఇంటిని, మంథని మునిసిపాలిటీలో త్వరలో 20 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నిర్మించబోతున్న 410 ఇల్లులకు పైలాన్ శంకుస్థాపన మంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అక్కడే మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్రాంట్ స్కీమ్ నిధుల నుండి నూతన గ్రామపంచాయతీ భవనాలకు కోటి 40 లక్షలతో మంథని మండలంలోని అడవి సోమనపల్లి, ఖానాపూర్, మల్లేపల్లి, అరెంద, గోపాల్ పూర్, ఉప్పట్ల, తోటగోపయ్యపల్లి గ్రామపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 11గంటలకు మంథనిలోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానంతరంమధ్యాహ్నం 12 గంటలకు మంథని గంగాపురి వద్ద ఆర్ఆర్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మంథని , రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ నాలుగు మండలాల లబ్ధిదారులకు మరియు అన్ని మండల 308 ముఖ్యమంత్రి సహాయ నిధి (కోటి 8లక్షలు విలువ చేసే) చెక్కులు,14 కల్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు మంథని ఆర్ఆర్ గార్డెన్ లో మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు,

# శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు

తిరుమల, ఆగస్టు1,



తిరుమలలో వసతి సమస్యను అధిగమించేందుకు టీటీడీ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భక్తులకు వసతి ఇబ్బందులు రాకుండా ఎన్నో చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు చేస్తూ ఈ మేరకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారిని శ్రీవాణి టికెట్లను కొనుగోలు చేసి స్వామి వారి దర్శనం చేసుకునే భక్తులకు వసతి సమస్య రాకుండా ప్రయత్నిస్తోంది. శ్రీవాణి దర్శన సమయాల్లో మార్పు చేయాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఉదయం 10 గంటలకు ఉన్న దర్శన సమయాన్ని సాయంత్రం 4.30 గంటలకు మార్పు చేసింది. ఏ రోజుకు ఆ రోజు శ్రీవాణి దర్శన టికెట్ల జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆఫ్ లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు పొందే భక్తులకు అదే రోజు దర్శనం కల్పించనుంది. తిరుమలలో దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. తిరుమలలోని గోకులం గెస్ట్ హౌస్ లో అధికారులతో సమావేశం నిర్వహించిన టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తిరుమలలో వసతి గృహాలపై భారం తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్న టిటిడి.. ఆగస్టు 1 నుంచి నూతన విధానం అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవాణి టికెట్లను జారీ చేయనుంది. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు దర్శన టికెట్లు జారీ చేయనుంది. తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తున్న టీటీడీ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్ లైన్ లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు మాత్రం యథావిధిగానే ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. నవంబర్ 1వ నుండి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద సాయంత్రం 4.30 లకు రిపోర్టింగ్ సమయం కేటాయిస్తోంది. శ్రీవాణి టికెట్ ల ద్వారా టిటిడి కి రోజు రూ. కోటిన్నర ఆదాయం వస్తుండగా ఏటా దాదాపు రూ. 500 కోట్లు వస్తోంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పు పై తీసుకున్న నూతన విధానం ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని టిటిడి భావిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం వల్ల శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా 3 రోజుల సమయం పడుతున్నట్లు టీటీడీ గుర్తించింది. దీంతో వసతిఇబ్బంది, సమయం వృధా కాకుండా ఉండేందుకు కొత్త ఆలోచనకు టీటీడీ శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. నూతన విధానం తో భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతోందని భావిస్తోంది.

# గుంతకల్లు, గుత్తి స్టేషన్లలో సిగ్నలింగ్ క్యాబిన్

అనంతపురం, ఆగస్టు1,

అనంతపురం జిల్లా గుంతకల్లు, గుత్తి రైల్వే జంక్షన్‌లకు మహర్దశ పట్టనుంది. త్వరలోనే అధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు కానుంది. ఇది కనుక పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైళ్లు.. రైల్వేస్టేషన్లలో నిర్దేశిత సమయానికే బయల్దేరుతాయని అధికారులు చెప్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పుతాయంటున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ వ్యవస్థ కంప్యూటర్ల ద్వారా నడుస్తుందని.. దీంతో రైలు ప్రమాదాలు నివారించవచ్చని చెప్తున్నారు. అయితే ఇది అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.చుక్ చుక్ రైలు.. అతనెవరో సినీ రచయిత అన్నట్లుగా మధ్యతరగతి కుటుంబానికి ఓ నేల విమానం.. అలాగే ఈ రైలు జీవిత కాలం లేటు అని కూడా అతని సహచర రచయిత ఎవరో అన్నట్లు గుర్తు.. ఎవరెన్ని విధాలుగా పొగిడినా, తెగిడినా.. రైలంటే ఓ ఎమోషన్.. రైలు ప్రయాణమంటే ఓ అనుభవం.. అది మంచిగా అయినా, ఇబ్బందికరంగా అయినా.. అయితే రైలు ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూనే ఉంటుంది. సువిశాల భారతదేశంలో కోట్లాది మంది జనం ప్రయాణించే రైలును మరింత ఉన్నతంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లాలోని గుంతకల్లు , గుత్తి రైల్వే జంక్షన్లలో రైలు ప్రయాణికుల కోసం అత్యాధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు.రైలు ప్రయాణికులను ఎక్కువగా ఇబ్బందికి గురిచేసే అంశాలు.. రైలు టైమింగ్స్.. ఫలానా సమయానికి రైలు బయల్దేరుతుందని.. లేదా వస్తుందని అనుకుంటే.. గంట అటో ఇటో కాక తప్పదు. దీంతో రైల్వేస్టేషన్లలో రైళ్ల కోసం ప్రయాణికులకు నిరీక్షణ తప్పదు. ఈ సమస్యకు చెక్ పెట్టేలా.. రైల్వేస్టేషన్ల గుండా సకాలంలో రైళ్లు బయలుదేరేలాగుత్తి రైల్వే జంక్షన్ల వద్ద రైల్వే శాఖ అత్యాధునిక వసతులు సమకూర్చుతోంది. ఇందుకోసం రూ. 47.69 కోట్లు కేటాయించారు. ఇటీవల కాంట్రాక్టర్లకు ఈ పనులను కూడా అప్పగించే ప్రక్రియ పూర్తైంది.రూ.47 కోట్లతో చేపట్టే పనులు పూర్తి అయితే.. గుంతకల్లు, గుత్తిలలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. గుంతకల్లు జంక్షన్‌లో ప్రస్తుతం మూడు సిగ్నలింగ్ క్యాబిన్లు ఉన్నాయి. అయితే వీటిని తొలగించి అన్నింటినీ ఒకేచోట అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రత్యేకంగా సిగ్నలింగ్ క్యాబిన్ నిర్మించారుఅధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి వస్తే.. సిగ్నల్స్ కంప్యూటర్ ద్వారా పనిచేస్తాయి. దీంతో రైళ్లు డేంజర్ సిగ్నళ్లు దాటడం వంటి ఘటనలకు ఆస్కారం ఉండదు. అలాగే రైలు ప్రమాదాలను కూడా నివారించవచ్చని అధికారులు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో యార్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే తప్ప.. సిగ్నలింగ్ వ్యవస్థలో మార్పులు చేయలేమని అధికారులు చెప్తున్నారు. దీంతో అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.

# ఏపీ టెన్త్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, ఆగస్టు1,

సీపీబీఎస్.. ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలులోకి తెచ్చింది. ఏడాదిరి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తుంది. అందులో ఏది ఎక్కువ మార్కులు వస్తే వాటినే పరిగణనలోకి తీసుకుంటారు. సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగానే రాష్ట్రాలు సిలబస్ రూపొందిస్తున్నాయి. పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ చేస్తున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పదో తరగతి పరీక్షల విధానంలో మార్పులు చేసింది. ఈమేరకు 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ప్రశ్నపత్రాల బ్లూ ప్రింట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త బ్లూ ప్రింట్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక నైపుణ్యాలను పరీక్షించేలా రూపొందించబడింది. బట్టీ చదువులకు బదులు.. విద్యార్థుల అవగాహన స్థాయిని మెరుగుపరిచే ప్రశ్నలకు ప్రాధాన్యం ఇచ్చారు.కొత్త మోడల్ పేపర్లు విద్యార్థుల సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి. ఈ ప్రశ్నలు విద్యార్థులు తమ జ్ఞానాన్ని వాస్తవ పరిస్థితులకు అన్వయించేలా, సమస్యలను విశ్లేషించి పరిష్కరించేలా ఉంటాయి. సైద్ధాంతిక పాఠాలను వాస్తవ జీవిత సందర్భాలతో అనుసంధానించే ప్రశ్నలు, ఓపెన్?ఎండెడ్ ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. ఇది విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచన, నిర్ణయాధికారాన్ని పెంపొందిస్తుంది.విద్యాశాఖ పేర్కొన్నట్లుగా, ఈ మార్పులు విద్యార్థుల పనితీరు ఆధారిత అవగాహనను పెంచడానికి ఉద్దేశించబడ్డాయి. సంప్రదాయ పరీక్షా విధానంలో ఎక్కువగా గుర్తుంచుకోవడంపై దృష్టి ఉండగా, కొత్త విధానం విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ మార్పులు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.ఈ కొత్త విధానం ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను సృజనాత్మక ప్రశ్నలకు అనుగుణంగా మార్చుకోవాలి. అదే సమయంలో, విద్యార్థులు సంప్రదాయ రాత పరీక్షలకు బదులు విశ్లేషణాత్మకంగా ఆలోచించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఈ మార్పులు విద్యా వ్యవస్థలో నాణ్యతను పెంచడంతోపాటు, విద్యార్థులను ఆధునిక పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

# తిరుపతి ఎమ్మార్వో ఎంతకు తెగించాడంటే..

తిరుపతి, ఆగస్టు1,

అతడు ఉన్నత చదువులు చదివాడు.. పోటీ పరీక్షలు రాసి ఏకంగా ఎమ్మార్వో అయ్యాడు. మండలానికి మెజిస్ట్రేట్ గా కొనసాగుతున్నాడు. అటువంటి వ్యక్తి బాధ్యతగా ఉండాలి. వివిధ సమస్యలపై తన వద్దకు వచ్చే వారికి పరిష్కారాన్ని చూపించాలి. ఒక అధికారిగా అది అతని బాధ్యత. ఆ బాధ్యతను అతడు గాలికి వదిలేసాడు. పైగా ఒక కిందిస్థాయి మహిళా ఉద్యోగిపై కన్ను వేశాడు. అంతటితో ఆగలేదు. ఏకంగా ఇంటికి వెళ్ళాడు.. చేయకూడని పని చేసేందుకు యత్నించాడు. కానీ ఇంతలోనే ఆ అమ్మాయి అమ్మ రావడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది.తిరుపతి జిల్లాలో ఓ ఎమ్మార్వో ఓ వీఆర్వోను వేధిస్తున్నాడు. లైంగికంగా ఇబ్బంది పడుతున్నాడు. తన కోరిక తీర్చాలని.. కోరిక తీర్చితే ఏదైనా ఇస్తానని ఆమెకు ఆఫర్ కూడా ఇస్తున్నాడు. సంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఆమె.. ఆ అధికారి చేష్టలను మౌనంగా భరించేది. ఎదురు తిరిగితే ఇబ్బంది పెడతాడేమోనని.. ఎక్కడికైనా బదిలీ చేస్తాడేమోనని భయపడిపోయేది. ఇదే అదునుగా ఎమ్మార్వో రెచ్చిపోయేవాడు. " నీ వయసు.. నీ అందం.. నన్ను నిలువనీయకుండా చేస్తున్నాయి. ఏదైనా చేయాలనిపిస్తున్నాయి. త్వరగా ఆ పని కానిద్దాం. మీ ఇంటికి వస్తాను. నాటు కోడి తీసుకొస్తాను. కమ్మని కూర వండు. ఆ కూరను తింటూ నీ అందాన్ని జుర్రుకుంటాను" అంటూ ఆమెకు సందేశాలు పంపినట్టు సమాచారం. ఈ సందేశాలకు ఆమె దగ్గర నుంచి రిప్లై రాకపోవడంతో.. ఏకంగా ఆమె ఇంటికి వెళ్ళిపోయాడు ఆ ఎమ్మార్వో. తన దుస్తులు తొలగించి కోరిక తీర్చాలంటూ ఆమెను ఇబ్బంది పెట్టాడు.ఇంటికి రావడం.. దుస్తులు తొలగించి తన ముందు అత్యంత దారుణంగా నిలబడటంతో.. ఆ యువతి తట్టుకోలేకపోయింది. ఈ విషయాన్ని తన తల్లికి చెప్పింది. అదే సమయంలో ఆమె అక్కడికి వచ్చి ఆ ఎమ్మార్వోకి దేహ శుద్ధి చేసింది. చెప్పుతో చెంప దెబ్బలు కొట్టింది. ఆ తర్వాత ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతం ఆ ఎమ్మార్వో పోలీసులు అదుపులో ఉన్నాడు. ఈ ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.. అయితే ఆ ఎమ్మార్వో ఇప్పుడు మాత్రమే కాదని.. గతంలో అనేక సందర్భాల్లో మహిళా ఉద్యోగులను ఇలానే నరకం చూపించాడని.. ఇబ్బంది పెట్టాడని సమాచారం. ఇతర పై శాఖపరమైన చర్యలు కూడా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. మొత్తంగా ఒక విఆర్వో విషయంలో చేయకూడని పని చేసిన ఎమ్మార్వో తన ఉద్యోగ జీవితాన్ని.. వ్యక్తిగత జీవితాన్ని బజారుపాలు చేసుకున్నాడు.

# ఖైరతాబాద్ లో రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం పాల్గొన్న మంత్రి పొన్నం

హైదరాబాద్

ఖైరతాబాద్ నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ విజయలక్ష్మీ, అధికారులు హజర్యారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం. తెలంగాణ లోని 32 జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుంది. హైదరాబాద్ జిల్లాలో సివిల్ సప్లైస్, జీహెచ్ ఎంసీ సమన్వయం తో రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. రేషన్ కార్డులు పొందుతున్న వారందరికీ శుభాకాంక్షలు . గతంలో దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేకుండే. పెద్దలకే పరిమితమైన సన్న బియ్యం ఇప్పుడు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం . గతంలో 5 లక్షల రేషన్ కార్డులు తొలగించారు. గత 10 సంవత్సరాలుగా లక్షలాది మంది రేషన్ కార్డులు అడిగారు..ఒక్కటి ఇవ్వలేదు. అప్లికేషన్ పెట్టుకోగానే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నాం..ఇప్పటికీ వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు జరిగాయి. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. గతంలో ఉప్పల్ లో పని చేస్తుంటే కొల్లూరు లో ఇల్లు ఉంటే ప్రజలకు ఎలా ఉపయోగపడుతుంది. ఉన్న చోటే ఇల్లు ఇవ్వాలని, హైదరాబాద్ లో 55,378 రేషన్ కార్డులు కొత్తగా ఇస్తున్నాం..ఫలితంగా 3,79,249 రేషన్ కార్డులు అయ్యాయి. లబ్ధిదారుల సంఖ్య 23,61,440 లక్షల నుండి 27,40,689 లక్షలకు పెరిగిందిని అన్నారు.

ఖైరతాబాద్ నియోజకవర్గంలో 1953 కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుండగా 7435 మందికి కొత్తగా రేషన్ కార్డు లబ్దిదారులు అయ్యారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో మొత్తం 35648 నుండి 37601 కి పెరిగాయి. లబ్ధిదారుల సంఖ్య 1,07.087 నుండి 1,20,974 కి పెరిగింది. ఈ నియోజకవర్గంలో ఇంకా 4898 కొత్త రేషన్ కార్డులు పరిశీలించాల్సి ఉంటుంది. ప్రజా సమస్యలు వినడం మా బాధ్యత వాటిని పరిష్కారం చేయడం మా ప్రభుత్వ బాధ్యత. ఆర్థిక సంక్షోభం ఉన్న ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం. రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశాం. మేము ఈ ఒక్క సంవత్సరమే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుంటున్నారు. ఇప్పుడు హైదరాబాద్ 15 నియోజవర్గాల్లో 55 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి బర్లను తోలి నిరసన?

జయశంకర్ భూపాలపల్లి,

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లోకి బర్రెలను పంపించి నిరసన తెలిపారు. పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించారు. బాధితులు తెలిపిన ప్రకారం.. భూపాలపల్లి టౌన్ మంజూరు నగర్ కి చెందిన కూరాకుల ఓదెలు, లలిత దంపతులు పశు పోషణ చేస్తూ జీవిస్తున్నారు. స్థానికంగా ఉన్న వారి స్థలంలో ఇల్లు కట్టుకొని, బర్ల కోసం షెడ్డు వేశారు. వీరి ఇంటికి కొద్ది దూరంలో సింగరేణి స్థలం ఉంది. అక్కడి వరకు సీసీ రోడ్డు వేయాలంటే బర్ల కొట్టం అడ్డంగా ఉంది. అది ప్రభుత్వ స్థలంలో ఉందని ఓదెలు కుటుంబానికి నోటీసులు ఇచ్చి.. గురువారం పోలీసుల సహకారంతో మున్సిపల్ ఆఫీసర్లు షెడ్డును కూల్చేశారు.ఎందుకు కూల్చారని బాధితులు అడిగితే.. ఆఫీసర్లు ఎమ్మెల్యే పేరు చెప్పడంతో కోపంతో ఓదెలు దంపతులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి తమ బర్లను తోలుకుని వెళ్లి నిరసన తెలిపారు.న్యాయం చేయకపోతే పురుగుల మందు తాగి చస్తామని మందు డబ్బాతో హెచ్చరించారు. పోలీసులు అడ్డుకుని ఓదెలు దంపతులను స్టేషన్ కు తరలించారు.నాకు తెల్వకుండా చేశారు: ఎమ్మెల్యే గండ్రమున్సిపల్ ఆఫీసర్లు బర్ల కొట్టాన్ని కూల్చివేసినది తనకు తెలియదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. షెడ్డును కూల్చివేయమని ఎవరికీ చెప్పలేదని, బాధ్యులైన ఆఫీసర్లపై చర్యలు తీసుకుని, ఓదెలు కుటుంబానికి న్యాయం చేస్తానన్నారు.

# పోలీసుల కస్టడికి డా. నమ్రత

హైదరాబాద్సృష్టి ఐవిఎఫ్ కేసులో గోపాలపురం పోలీసులు డా. నమ్రతను కస్టడీకి తీసుకున్నారు. చంచల్ గూడ జైలునుంచి ఆమెను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు నమ్రతను విచారించనున్నారు. నమ్రత కుమారుడు జయంత్, డాక్టర్ సదానందంతో పాటు టెక్నీషియన్ చెన్నారావును కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేసారు. నేనేమి తప్పు చేయలేదని నమ్రత అంటున్నారు

వైకాపా హయంలో ఇసుక స్కాం చాలా పెద్దది

విజయవాడవైసీపీ ఇసుక దోపిడీపై ఎమ్మెల్యే వసంతకృష్ణప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక స్కామ్ చాలా పెద్దది. వైసీపీ ఇసుక దోపిడీ వివరాలు నా దగ్గరున్నాయి. సిట్ విచారణకు పిలిస్తే వాస్తవాలు వివరిస్తా.

# జగ్గయ్యపేట పట్టణంలో సిపిఐ భారీ ర్యాలీ

జగ్గయ్యపేట

భారత కమ్యూనిస్ట్ పార్టీ యన్.టి.ఆర్ జిల్లా ద్వితీయ మహా సభలు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆవిష్కరించారు.

తరువాత జగ్గయ్యపేట పట్టణంలో గల కోదాడ రోడ్డు లో ఆర్.టి.సి డిపో వద్ద నుండి యన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా కమలథియేటర్, బస్టాండ్ మీదుగా బలుసుపాడు సెంటర్ పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభ వేదిక వరకు సిపిఐ పార్టీ భారీ ర్యాలీ చేపట్టింది.

ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ,సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్,సిపిఐ జాతీయ నాయకులు అక్కినేని వనజా,మాజీ యం.యల్.సి జెన్ని విల్సన్,ఎఐవైయుఫ్ జాతీయు కార్యదర్శి వరుచూరి రాజేంద్ర,జగ్గయ్యపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్క్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలకంతం ప్రసాద్,మండల కార్యదర్శి వెంటికల శ్రీనివాసరావు,సహయ కార్యదర్శులు మాశెట్టి రమేష్, షేక్ కరీం,భోగ్యం నాగులు,మహ్మద్ అసదుల్లా మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు,పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మోసం, దగా, నయవంచనకు మరో పేరు కాంగ్రెస్

హైదరాబాద్

కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అన్న నిజం ఫార్మా సిటీ భూముల వ్యవహారంతో మరోసారి తెలిసిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర అవసరాలకు వాటిని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉందన్న అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య అన్నారు. మా భూములు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ రాక్షసత్వాన్ని అడ్డుకుంటామన్నారు.

ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీ ని రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. అడుగడుగునా అన్నదాతలు మర్లవడుతున్నా, ఏకంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ కి బుద్ధి రావడం లేదన్నారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం చేసిందన్నారు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు.

లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా..రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందన్నారు కేటీఆర్.

అబద్ధపు హామీలి ఇవ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, సిగ్గులేకుండా భూ కబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్ నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కు తింటున్నాయని చెప్పారు.

దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భూములు తిరిగి ఇచ్చేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఈనెల 13వరకు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు గడువు

మంథని

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బి.ఎ., బీ.కాం., మరియు బీఎస్సీ కోర్సులలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకై గడువు ఆగస్టు 13 వరకు ఉన్నదని మంథని అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయకర్త కర్నాటి కృష్ణ, మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా తెలియజేశారు.రెగ్యులర్ లేదా ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ లేదా ఐటిఐ మొదలైన రెండేళ్ల కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ ఓపెన్ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి అర్హులని తెలియజేశారు.

# రైతుకు దొరికిన మరో వజ్రం



కర్నూలు, ఆగస్టు1,

కర్నూలు జిల్లాలో వజ్రాల వేట ఊపందుకుంది. వర్షాలు కురుస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు వజ్రాల కోసం పొలాల్లో వెతుకుతున్నారు. తుగ్గలి మండలం దిగువ చింతలకొండలో ఓ రైతుకు దొరికిన వజ్రాన్ని రూ.13.5 లక్షలకు ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. అయితే, వజ్రాల కోసం జనం పొలాల్లో తిరగడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు సైతం ఎక్కువ ధర చెల్లించి వజ్రాలను కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు.కర్నూలు జిల్లాలో వజ్రాల వేట కొనసాగుతోంది.. వర్షాలు పడటంతో జిల్లాతో పాటూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చి గాలిస్తు?న్నారు. తాజాగా తుగ్గలి మండలంలోని దిగువ చింతలకొండ గ్రామంలో ఒక రైతుకు రెండు రోజుల కిందట పొలం పని చేస్తుండగా వజ్రం దొరికింది. ఆ వజ్రాన్ని అమ్మకానికి పెట్టారు.. చెన్నంపల్లికి చెందిన ఒక కొత్త వ్యాపారి దానిని రూ.13 లక్షల 50 వేలకు కొనుగోలు చేశాడు. వజ్రం దొరికిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.కర్నూలు జిల్లా జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, ఉప్పర్లపల్లి రెవెన్యూ పొలాల్లో వజ్రాలు దొరుకుతుంటాయి. ఈ సంవత్సరం పెండేకల్లు, డీసీకొండ పొలాల్లో కూడా వజ్రాలు లభించాయి. చాలా సంవత్సరాల క్రితం రాంపల్లి గ్రామ పొలాల్లో ఇద్దరు రైతులు వ్యవసాయ పనులు చేస్తుండగా వారికి వజ్రం దొరికింది. జొన్నగిరి, పెరవలి, గుత్తి, అనంతపురం వ్యాపారులు అందరూ కలిసి విలువైన, బరువైన వజ్రం ఎవరికైనా దొరికితే తక్కువ ధరకు కొనుగోలు చేస్తారని స్థానికులు చెబుతున్నారు.తొలకరి జల్లులు పలకరించగానే కర్నూలు జిల్లాలో వజ్రాలు మెరుస్తున్నాయి. రంగురాళ్లు తమ చేతిలో మెరిసి రాత మారుస్తుందని ఆశతో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వజ్రాల కోసం వందలాది మంది పొలాల్లో వెతుకుతున్నారు. అయితే వందలాది మంది పొలాల్లో తిరగడంతో భూమి గట్టిపడి సాగుకు ఇబ్బందిగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో తిరుగుతూ మొక్కలు తొక్కేస్తుండటంతో పంట దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు విసిగిపోయి “మా పొలాల్లో వజ్రాలు వెతకరాదు” అని హెచ్చరిక బోర్డులు పెడుతున్నారుగతంలో వజ్రాలు కొనేందుకు ఒకరిద్దరే ఉండేవారు. అప్పుడు వాళ్ళు ఎంత ఇస్తే అంత తీసుకొని వజ్రాన్ని వాళ్లకి ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు కొనేవాళ్ళు ఎక్కువయ్యారు. దొరికే రాళ్ల నాణ్యతను బట్టి పోటీ పడి ధర చెల్లిస్తున్నారు. మొత్తం పది మంది వ్యాపారులు కొనేందుకు పోటీ పడుతున్నారు. వజ్రం విలువ తెలిసిన వాళ్ళు ఏజెంట్లు చెప్పిన ధర నచ్చకపోతే నేరుగా వ్యాపారులకు సమాచారం ఇస్తున్నారు. వెంటనే వ్యాపారులు అక్కడికి చేరుకొని వేలం పాట నిర్వహిస్తారు. ఎక్కువ డబ్బులు ఎవరు ఇస్తే వారికే ఆ వజ్రం దక్కుతుంది.

# ధర్మస్థలలో బయిటపడుతున్న మృతదేహాలు మిస్టరీ కంటిన్యూ...

బెంగళూరు, ఆగస్టు 1,

కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం ‘ధర్మస్థల’ మరణాల మిస్టరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులకు కేసులో తొలి ఆధారం లభించింది. తవ్వకాల్లో భా గంగా శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలోని ఆరో పాయింట్ వద్ద మానవ అస్థిపం జర అవశేషాలను గుర్తించారు.ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడంతో కేసు దర్యాప్తులో ఉత్కంఠ పెరిగినట్టయింది. అస్థిపంజరం ఆనవాళ్లు చూ స్తుంటే అది ఒక పరుషుడివి అయి ఉండవచ్చని సిట్ అధికారులు భావిస్తున్నారు. అవశే షాలను ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యా బ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాత వాటి వివరాలు బయటికి రానున్నాయి. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాం తంలో రెండు దశాబ్దాల్లో అనేక మంది మహిళలు, యువతుల శవాలను పూడ్చి పెట్టినట్టు ఒక మాజీ పారిశ్యుద్ధ్య కార్మికుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. దీంతో ధర్మస్థల సాముహిక ఖనన కేసు దర్యాప్తును సిట్ ప్రారంభించింది. ఇప్పటికే మృతదేహాలు పూడ్చి పెట్టిన 15 అను మానిత ప్రదేశాలను పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే.పారిశుద్ధ్య కార్మికుడి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు మొదలుపెట్టిన సిట్ అధికారులు అతడిని వెంట తీసు కెళ్లి నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృతదేహాలను పూడ్చిపెట్టనట్టుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తిం చగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు.కాగా బుధవారం వరకు ఐదు ప్రదే శాల్లో మాన అవశేషాలకు సంబంధించిన ఆధారాలు లభించలేదని పోలీసు వర్గాలు ధ్రువీకరించాయి. తాజాగా ఆరో పాయింట్ వద్ద మృతదేహం అవశేషాలు బయటపడడంతో కేసులో కీలక పురోగతి లభించి నట్టయింది.దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవక్షేత్రం. గతంలో అక్కడ పనిచేసిన ఒక పారిశుద్ధ్య కార్మికుడు 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అ దృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్టు అనుమా నాలు ఉన్నట్టు పేర్కొనడం సంచలనం కలిగించింది.మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలపై పారి శుద్ధ్య కార్మికుడి నుంచి సిట్ అదికారులు వివరాలు అడిగి తెలుసుకుం టున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# పాకిస్తాన్ కు అమెరికా స్నేహహస్తం

న్యూఢిల్లీ, ఆగస్టు 1,

‘మోదీ.. నా బెస్ట్ ఫ్రెండ్.. భారత్?అమెరికా మధ్య మంచి వ్యాపార సంబంధాలు ఉన్నాయి. సైనిక పరంగానూ పరస్పర సహకారం ఉంది. భారత్‌తో త్వరలో కీలక వాణిజ్య ఒప్పందం జరుగుతుంది’ ఇవీ మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేశారు. కానీ ఇప్పుడు అదే ట్రంప్ నాలుక మడత పెట్టాడు.



పాకిస్తాన్‌తో చేతులు కలిపి.. భారత్‌ను మరో దెబ్బ తీశాడు. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయం భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య విధానాలు, ఇంధన భద్రతపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.

ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పాకిస్తాన్‌లో ‘విస్తారమైన చమురు నిల్వల‘ అభివృద్ధికి అమెరికా సహకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందం కోసం ఒక చమురు కంపెనీని ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాక, దక్షిణాసియా ఇంధన మార్కెట్‌లో ఆ దేశాన్ని బలోపేతం చేయవచ్చు’ అని వ్యాఖ్యానించాడు. ట్రంప్ వ్యాఖ్యల్లో ఆసక్తికర అంశం ఏమిటంటే, పాకిస్తాన్ భవిష్యత్తులో భారత్‌కు ఇంధనం విక్రయించే అవకాశం ఉందని సూచించడం. ఈ వ్యాఖ్య భారత్?పాకిస్తాన్ సంబంధాల సంక్లిష్టత మరింత పెంచుతుంది. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇలాంటి వాణిజ్య సహకారం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ట్రంప్ ఓ పిచ్చోడు.. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఎందుకంటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియదు. రెండోసారి అధ్యక్షుడు అయ్యాక ఆయన తీసుకున్న నిర్ణయాలు ఇటు అమెరికన్లతోపాటు, అమెరికాలోని విదేశీయులను టెన్షన్ పెడుతున్నాయి. ఇక సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. తాజాగా భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీనిని ప్రతీకార సుంకాలుగా పేర్కొన్నారు. ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటించారు. ఈ నిర్ణయం ఫార్మాస్యూటికల్స్, ఉక్కు, అల్యూమినియం, టెక్స్‌టైల్స్ వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు కేంద్రం కూడా ప్రతీకార సుంకాలను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషిస్తోంది. ఈ తరుణంలో ట్రంప్ తీసుకున్న పాకిస్తాన్ అనుకూల నిర్ణయం.. భారత్?పాకిస్తాన్ సంబంధాలపై కొత్త ఒత్తిడిని తీసుకొస్తుంది. భారత్, పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత ‘ఆపరేషన్ సిందూర్‘ వంటి సైనిక చర్యలు, ద్వైపాక్షిక సంబంధాలను మరింత దిగజార్చాయి. ఈ నేపథ్యంలో, పాకిస్తాన్‌తో అమెరికా చమురు ఒప్పందం భారత్‌కు భౌగోళిక?రాజకీయ సవాల్‌గా మారే అవకాశం ఉందిభారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు.. రెండో అతిపెద్ద ముడి చమురు దిగుమతిదారు. చమురు ధరలలో ఒక డాలర్ పెరుగుదల కూడా భారత ఆర్థిక వ్యవస్థపై వేల కోట్ల రూపాయల భారం వేస్తుంది. పాకిస్తాన్ నుంచి భారత్‌కు ఇంధన సరఫరా అనే ట్రంప్ ప్రకటన ఆచరణలో అంత ఈజీ కాదు. భారత్ ఇప్పటికే వెనిజులాలా, రష్యా వంటి దేశాల నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తోంది. అయితే, వెనిజులాతో వాణిజ్యం చేసే దేశాలపై ట్రంప్ 25% సుంకాలు విధిస్తామని హెచ్చరించడం భారత్‌కు కొత్త సవాలుగా మారింది.ట్రంప్ ప్రతీకార సుంకాలు, పాకిస్తాన్‌తో ఒప్పందం భారత్‌కు ఆర్థిక, రాజకీయ సవాళ్లను తీసుకొస్తున్నాయి. అయినా భారత ప్రభుత్వం జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం, ఆసియాన్, యూరోపియన్ యూనియన్ వంటి మార్కెట్లను అన్వేషిస్తోంది.

# పార్టీ పిరాయింపు లకు బ్రాండ్ అంబాసిడర్ బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

హైదరాబాద్‌కేటీఆర్, హరీష్ రావు రాష్ట్రం లో కొత్త డ్రామా కి తెర తీశారు. ఉప ఎన్నికలు వస్తాయి అని అంటున్నారు. రాష్ట్రం లో ఉప ఎన్నికలు రావని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బీఆర్ ఎస్ అధికారం లో ఉన్న పదియేళ్ళ లో 60 మంది ప్రతిపక్ష ఎంఎల్ఏ లను కొనుగోలు చేసిన నీచ చరిత్ర కేసీఆర్ ది. అప్పుడు రాని ఉపఎన్నికలు ఇప్పుడు ఎలా వస్తాయని అయన ప్రశ్నించారు. కాంగ్రెస్,టీడీపీ,వై ఎస్ ఆర్ సీ పీ,బీఎస్పీ చివరికి కమ్యూనిస్ట్ పార్టీ ఎంఎల్ ఏ లను బెదిరించి,ప్రలోభ పెట్టి అవినీతి డబ్బు తో కొనుగోలు చేసిన నీచులు మీరు. దేశం లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర బీఆర్ ఎస్ పార్టీ ది. పార్టీ పిరాయింపు లకు బ్రాండ్ అంబాసిడర్ బిఆర్ ఎస్ పార్టీ. పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ ఎస్ కు లేదు. మీరు చేసిన ఫిరాయింపుల పైన ముందు కేసీఆర్ ముక్కు నేలకు రాసి మరీ క్షమాపణ చెప్పాలి . ఒక వేళ ఉప ఎన్నికలు వచ్చినా అన్ని సీట్లు మేమే గెలుస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ లు పోయినట్లు ఉప ఎన్నికలు వస్తే బీ ఆర్ ఎస్ కు అదే జరుగుతుంది. మా సీఎం రేవంత్ రెడ్డి గేట్లు ఓపెన్ చేస్తే మీ కుటుంబం లోని ముగ్గురు నలుగురు తప్ప ఎవరూ బీఆర్ ఎస్ లో మిగలరని అన్నారు.

# విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

## అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్త్

పెద్దపల్లి పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాల ని అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్త్ అన్నారు. పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ, ఎస్ హెచ్ ఓ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మొదట పెద్దపల్లి డీసీపీ కార్యాలయం చేరుకున్న అబిలాష్ బిస్త్ పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ మర్యాదపూర్వకం గా మొక్కను అందచేసి స్వాగతం పలికారు. అనంత రం ఏ.ఆర్ సాయిదా దళ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా పోలీసు సిబ్బంది డ్యూటీలు, పోస్టింగ్‌లు, సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీల గురించి, పని చేసే ప్రదేశంలో సమస్యలు, కుటుంబ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బంది, పురుషులతోతో సమానంగా పిటిషన్ ఎంక్వయిరీ, బ్లూ క్లోట్స్, పెట్రోలింగ్ డ్యూటీ, నైట్ డ్యూటీ, కోర్ట్ డ్యూటీ, పోలీస్ స్టేషన్ డ్యూటీలతో పాటు బయట డ్యూటీలు చేయడాని కి ధైర్యంగా సిద్ధంగా ఉండాల న్నారు. పోలీస్ స్టేషన్ లో స్కూటీలు ఏర్పాటు చేయాలని మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేడు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులపంపిణీ

మంథని మంథని నియోజకవర్గ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మల్హర్, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమెల మరియు ఇతర మండలాలకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 308 చెక్కులకు గాను 1 కోటి 8 లక్షల 46 వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. శనివారం దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి చేతుల మీద రేపు ఉదయం 11 గంటలకు మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో గల ఆర్ఆర్ గార్డెన్స్ లో ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు,14మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నారు. మంథని మండలానికి సీఎంఆర్ఎఫ్ 74 చెక్కులు, ముత్తారం మండలానికి సీఎంఆర్ఎఫ్ 40 చెక్కులు. రామగిరి మండలానికి సీఎంఆర్ఎఫ్ 38 చెక్కులు, కమాన్ పూర్ మండలానికి సీఎంఆర్ఎఫ్ 25 చెక్కులు, పాలకుర్తి మండలానికి - సీఎంఆర్ఎఫ్ 08 చెక్కులు, కాటారం మండలానికి సీఎంఆర్ఎఫ్ 27 చెక్కులు,మహాముత్తారం మండలానికి సీఎంఆర్ఎఫ్ 20 చెక్కులు, మహదేవ్ పూర్ మండలానికి సీఎంఆర్ఎఫ్ 18 చెక్కులు, మల్హర్ రావు మండలానికి సీఎంఆర్ఎఫ్ 35 చెక్కులు, పలిమెల మండలానికి సీఎంఆర్ఎఫ్ 2 చెక్కులు, ఇతర మండలాలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ 21 చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. మంథని నియోజకవర్గంలోని ప్రజలు పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించి అండగా నిలిచారు.

## శ్రమదానంలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్

పరిగి

పరిగిలోని ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శ్రమదానం కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ, స్థానిక ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు వినూత్న శిక్ష కోర్టు పరిసరాలను శుభ్రం చేసిన నిందితులు

చీరాల

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన పది మంది ముద్దాయిలకు చీరాల న్యాయమూర్తి కాత్యాయని గురువారం వినూత్నమైన శిక్ష విధించారు. ఈ నేరానికి వారికి మూడు రోజులు జైలు శిక్ష విధించిన న్యాయమూర్తి ఈ శిక్షలో భాగంగా మూడు రోజులపాటు కోర్టు ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఇందుకు ఒప్పుకున్న ముద్దాయిలు చీపురు చేతబట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు వారి పనులను పర్యవేక్షించారు

## హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

హైదరాబాద్

అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ – అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ – అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

## పంచాయతీ కార్మికురాలిపై టీడీపీ నేత దాడి కార్మికుల నిరసన

మైలవరం

మైలవరంలో పంచాయితీ లో పని చేస్తున్న కార్మికులపై దాడి జరిగి మూడు రోజులు అవుతున్న ఇంతవరకు టీడీపీ నేత కటారి ఉమామహేశ్వరావు అరెస్టు చేయకపోవడం నందిగామ మున్సిపల్ కార్మికులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసారు. ??ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె గోపాల్ మాట్లాడుతూ మైలవరం పంచాయతీలో పనిచేస్తున్న భవాని అనే కార్మికురాలుపై దాడికి తెగబడ్డ టిడిపి నేత కటారి ఉమామహేశ్వరరావు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

రోజువారి దినచర్యగా తన విధులలో హాజరైన పంచాయతీ కార్మికురాలు భవాని (40)ని చెత్తను వీధి వీధినా సేకరించే సమయంలో ఘటన జరిగింది. ??కారులో నుంచి దిగి వచ్చి రాగానే చంపలపై కొడుతూ కడుపులో తన్ని టిడిపి నేత కటారి ఉమామహేశ్వరరావు వీరంగం సృష్టించాడని ఆరోపించారు. ??తక్షణమే కటారి ఉమామహేశ్వరరావును అరెస్టు చేయాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులందరూ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సలికేటి నరేష్, కార్యదర్శి దాసవరపు సైదా, మహిళా నాయకురాలు పుట్ట మాణిక్యం, ఆకుల బేబీ, రుతుమ్మ, చిన్నమ్మాయి, కార్మికులు పాల్గొన్నారు...

## నాఫ్తాలిన్ వ్యాన్ బోల్తా? అధికారుల అప్రమత్తం

అంబేద్కర్ కోనసీమ

తాటిపాక ఒ.ఎన్.జి.సి ప్లాంట్ నుండి కలకత్తా వెళుతున్న నాఫ్తాలిన్ ట్యాంకర్ ముమ్మిడివరంలో బోల్తా పడింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని దొమ్మేటి వారిపాలెం వద్ద రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి పడిపోయింది. 35 వేల లీటర్లతో ఉన్న ఈ ట్యాంకర్లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు లిక్విడ్ ఉండటంతో అధికారులు అప్రమత్తమైయారు. వంద 100 మీటర్ల పరిధిలో గ్రామస్థులను వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిని అప్రమత్తం చేసారు. ముమ్మిడివరం పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# కమలానికి పన్నీరు బైబై...

చెన్నై, ఆగస్టు1

మిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని అన్నాడీఎంకే క్యాడర్ హక్కుల పునరుద్ధరణ కమిటీ గురువారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. పన్నీర్‌సెల్వం, ఇతర ప్యానెల్ సభ్యులతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ నేత, కమిటీ సలహాదారు పన్రుతి ఎస్ రామచంద్రన్ ఈ ప్రకటన చేశారు. "ఇకపై కమిటీ ఎన్డీఏలో భాగం కాదు" అని రామచంద్రన్ విలేకరులతో అన్నారు. ప్రజలతో మమేకం కావడానికి, కమిటీ స్థావరాన్ని బలోపేతం చేయడానికి పన్నీర్‌సెల్వం త్వరలో తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితిని బట్టి, భవిష్యత్తులో రాజకీయ పొత్తులపై తాము నిర్ణయం తీసుకుంటుందని రామచంద్రన్ అన్నారు. పన్నీర్ సెల్వం నాయకత్వంలో వాలంటీర్ల హక్కుల పునరుద్ధరణ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పరిస్థితి, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని తాము నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో సంబంధాలను తెంచుకుంటున్నాం. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ నుండి వైదొలగడానికి గల కారణం దేశం మొత్తానికి తెలుస్తుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటే.. పన్నీర్ సెల్వం తమిళనాడు అంతటా పర్యటించి ప్రజలను, స్వచ్ఛంద సేవకులను కలుస్తారు. ప్రస్తుతం మేం ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోవడం లేదు. ఇకపై ఎప్పటికీ బిజెపి కూటమిలో భాగం కాము. భవిష్యత్తులో పరిస్థితిని బట్టి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలో నిర్ణయిస్తాం రామచంద్రన్ స్పష్టం చేశారు. టీవలే అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం, ఓపీఎస్ బృందంతో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో పొత్తు పెట్టుకుంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి



ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉంటారని కూడా చెబుతున్నారు. ఇప్పటికే అన్నాడీఎంకే ఎవరిదిఅనే దానిపై ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య విభేదాలు ఉన్నాయి. అందులో ప్రస్తుత అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామికి మద్దతుగా ఆదేశాలు జారీ చేసిన తర్వాత అన్నాడీఎంకేను మళ్ళీ కైవసం చేసుకునే లక్ష్యంతో ఓపీఎస్ బృందం ఎడప్పాడి పళనిస్వామికి వ్యతిరేకంగా మద్దతుదారులు, స్వచ్ఛంద సేవకులను సేకరిస్తోంది. దీని కారణంగానే నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌లో చేరిన అన్నాడీఎంకేతో కలిసి పనిచేయలేక ఓపీఎస్ బృందం అధికారికంగా పార్టీని విడిచిపెట్టింది. ఎన్డీయే నుంచి బయటికి వస్తున్నట్లు రామచంద్రన్ ప్రకటించే సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. కాగా, మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. సీఎంతో చర్చల తర్వాత ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది.

## కాళేశ్వరం రిపోర్ట్... అధికారులపై చర్యలేవి

కరీంనగర్, ఆగస్టు1,

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు, అవకతవకలు అంటూ మొదటి నుంచి బలంగా విమర్శిస్తూ వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తరువాత విచారణ సంస్థల సిఫారసుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో మాత్రం అంత వేగంగా అడుగులు వేయడం లేదు. 2023 డిసెంబరులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం.. ఆపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం చాలా వేగంగా సాగింది. అయితే విజిలెన్స్ విచారణ నివేదిక వచ్చినప్పటికీ.. చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుందనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్, ఎన్‌ఫో ర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. దాదా పు ఏడాదికిపైగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేసిన విచారణలో అత్యంత కీలకమైన సమాచారం, రికార్డులు, ఫైళ్లు బయట కు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైనింగ్, నిర్మాణ ప్రారంభ పనుల నుంచి మొదలుకుని.. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ ఏడో నెంబరు బ్లాక్ కుంగుబాటు వరకు అస లు ఏం జరిగింది.. ఎలాంటి లోటుపాట్లు ఉన్నాయి.. ఎవరి బాధ్యత ఎంతవరకు ఉం ది.. ఎవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. తదితర అన్ని అంశాలతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్ర విజిలెన్స్ కమి షన్‌కు నివేదికను ఇచ్చింది. దీనిని పరిశీలించిన విజిలెన్స్ కమిషన్ ఎవరెవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సిఫారసు చేస్తూ.. 18.3.2025న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందించింది. దాదాపు 10 పేజీల విజిలెన్స్ కమిషన్ నివేదికలో.. ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతోపాటు బాధ్యులైన వారి సబార్డినేట్స్‌పై కూడా చర్యలు తీసుకునేందుకు ఆలోచించాలని స్పష్టంగా సిఫారసు చేసింది. బాధ్యులైనవారిని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిషన్ సిఫారసులను 18.3.2025న ప్రభుత్వానికి కమిషన్ లేఖ రాసింది. అంటే ఇప్పటికి దాదాపు నాలుగున్నర నెలల కాలం గడిచింది. ఇప్పటివరకు అటు ఆర్థిక శాఖ, ఇటు నీటిపారుదల శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలుగా (విజిలెన్స్ కమిషన్ పేర్కొన్న ఏప్రిల్ 2015 నుంచి 21.10.2023 వరకు) పనిచేసిన ఐఏఎస్ అధికారులపై చర్యలు తీసుకోవడానికి మాత్రం ప్రభుత్వం జంకుతూనే ఉన్నట్టు కనపడుతోంది. విజిలెన్స్ కమిషన్ పేర్కొన్నట్టు.. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేసినప్పటి నుంచి మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు పగుళ్లు వచ్చి కుంగినప్పటి వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ/స్పెషల్ చీఫ్ సెక్రటరీలుగా పలువురు పనిచేశారు. గతంలో సీఎస్‌గా చేసి రిటైర్డ్ అయిన ఎస్.కె. జోషి అంతకుముందు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేశారు. తరువాత వికాస్‌రాజ్ నీటి పారుదల శాఖ సెక్రటరీగా, ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జనవ రి, ఫిబ్రవరిలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన సోమేశ్‌కుమార్ నీటిపారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగాకూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత రజత్‌కుమార్ 2021 ఫిబ్రవరి నుంచి 2023 నవంబర్ వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. వీరెవరికీ నోటీసులు ఇవ్వలేదు. చర్యలు తీసుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయని బలంగా చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ సంస్థల నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోవడానికి మాత్రం ఎందుకో తాత్సారం చేస్తున్నట్టుగా అర్థమవుతోంది. ఎంత బలంగా విమర్శలు చేశారో.. అంతే వేగంగా విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.. చర్యల విషయంలో మాత్రం ఆ వేగాన్ని ప్రదర్శించడం లేదనే విమర్శలు వినపడుతున్నాయి. పైపెచ్చు.. కేవలం ఇంజినీ ర్లనే బాధ్యులుగా చేస్తున్నారని, ప్రాజెక్టులకు సారథ్యం వహించిన ఉన్నతాధికారులు, ఐఏఎస్‌లపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అంతగా సుముఖంగా లేదనే సంకేతాలు స్పష్టంగా కనపడటంపై కూడా విమర్శలు వస్తున్నాయి. కుటుంబాలకు దూరంగా క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న తమలాంటి కింది స్థాయి ఉద్యోగులపై ప్రభుత్వం చర్యల పేరు తో కొరడా ఝులిపిస్తోంది. అదే విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. ఉన్నతస్థాయి అధికారులు, ఐఏఎ స్‌లపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం జంకుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేసినప్పటి నుంచి అంటే.. ఏప్రిల్ 2015 నుంచి మేడిగడ్డ బ్యారేజీ ఏడవ బ్లాక్ కుంగిన వరకు.. అంటే 21.10.2023 వరకు ఆ ఆర్థిక, నీటిపారుదల రెండు శాఖలకు ప్రిన్సిపల్ సెక్రటరీలుగా పనిచేసినవారితోపాటు బాధ్యులైన వారి సబార్డినేట్స్‌పై చర్యలు తీసుకోవడానికి ఆలోచించాలంటూ స్పష్టంగా పేర్కొ న్నారు. ఇందుకు ప్రధాన కారణాలను తెలుపుతూ ప్రాజెక్టు విషయంలో వచ్చిన ప్రతిపాదనల లోటుపాట్లను చూడకుండా గుడ్డిగా ఆమోదించడం వలన వారిపై చర్యలు తీసుకో వడానికి ఆలోచించాలంటూ విజిలెన్స్ కమిషన్ స్పష్టంగా పేర్కొంది.

## ఈ-కామర్స్ డెలివరీ సంస్థల స్టోర్లపై దాడులు.. కుళ్లిపోయిన..పాడైన పదార్థాల అమ్మకం

హైదరాబాద్, ఆగస్టు1

హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు జెప్టో, స్విగ్గీ వంటి ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల స్టోర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆహార భద్రతా నిబంధనలు పాటించకపోవడం, పరిశుభ్రత లోపించడంతో పాటు నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని ఫిర్యాదులు రావడంతో ఈ తనిఖీలు చేపట్టారు. స్టోర్లలో ఈగలు, దోమలు విపరీతంగా ఉండటం, సిబ్బంది పరిశుభ్రత పాటించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. సేకరించిన ఆహార నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. వినియోగదారులు ఆహారం కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ అనేది చాలా సాధారణమైపోయింది. సమయం లేకనో, వంట చేయడానికి బద్ధకించి కొందరు, లేదా కొత్త రుచులు ఆస్వాదించడానికి ఇంకొందరు ఇలా ఆన్‌లైన్‌లో ఆహారం ఆర్డర్ చేస్తున్నారు. అయితే.. ఈ సౌలభ్యంతో పాటు ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో దీనిపై పెరుగుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు. తాజాగా.. హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన జెప్టో, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, ఇన్‌స్టా మార్ట్, బిగ్ బాస్కెట్ల స్టోర్స్, డెలివరీ పాయింట్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ఈ సంస్థల స్టోర్‌లలో ఆహార భద్రతా నిబంధనలు అస్సలు పాటించడం లేదని అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెడితే నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని జీహెచ్‌ఎంసీకి (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా.. నగరవ్యాప్తంగా 27 స్టోర్‌లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి.. 36 ఆహార నమూనాలను సేకరించారు. వీటిని తదుపరి పరీక్షల కోసం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపారు. తనిఖీలలో స్టోర్‌లలో ఈగలు, దోమలు విపరీతంగా తిరుగుతున్నట్లు అధికారులు గమనించారు. అంతేకాదు.. అక్కడ పనిచేసే సిబ్బంది ఎలాంటి ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించడం లేదని, పరిశుభ్రతకు అస్సలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అధికారులు వెల్లడించారు. ఇది కస్టమర్ల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగించే అంశం. ఈ-కామర్స్ డెలివరీ సంస్థల స్టోర్లలోనే కాదు, ఇటీవల కాలంలో చాలా హోటల్స్, రెస్టారెంట్లలో కూడా పరిశుభ్రత పాటించకపోవడం అధికారుల తనిఖీల్లో వెలుగు చూస్తోంది. ఆహార పదార్థాల్లో కల్తీ కూడా పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే విషయం. పాడైపోయిన వంట నూనెలు వాడటం, నిల్వ ఉన్న ఆహారాన్ని తిరిగి వేడి చేసి విక్రయించడం, రంగులు, హానికర రసాయనాలు వాడటం వంటివి జరుగుతున్నాయి. ఈ కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, వినియోగదారులు ఆహార పదార్థాలు కొనేటప్పుడు, ఆర్డర్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. నమ్మకమైన, పేరున్న రెస్టారెంట్లు లేదా స్టోర్ల నుంచే ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే, డెలివరీ వచ్చిన ఆహారం నాణ్యత, ప్యాకింగ్ పరిశీలించుకోవాలి. ఏదైనా అనుమానం వస్తే, వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా ఇలాంటి మోసాలను అరికట్టవచ్చు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందన్న విషయం మర్చిపోవద్దు.

# ఏఐతో రీ నోట్ బుక్

హైదరాబాద్, ఆగస్టు1

రీనోట్ ఏఐ నోట్ బుక్ డిజిటల్ రాతల్లో కొత్త విప్లవం తీసుకొచ్చింది. పుస్తకాలు డైరీలు పక్కన పెట్టి కొత్త టెక్నాలజీతో రాతలు మార్చేలా హైదరాబాద్‌కు చెందిన క్వాడ్రిక్ ఐటీ సంస్థ రూపొందించిన ఈ సరికొత్త రీనోట్ ఏఐ నోట్ బుక్ చూపురులను హౌరా అనిపిస్తుంది. ఈ రీనోట్ ఏఐ నోట్ బుక్ అనేది ఒక స్మార్ట్, రీయూజ్ పరికరం. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిజికల్ రాతలను డిజిటల్ టెక్నాలజీతో కలిపి అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ంఎ-ఆధారిత రీయూజబుల్ నోట్ బుక్‌గా గుర్తించబడింది. ప్రస్తుతం ఢిల్లీ ఎక్స్ ఫోలో ఈ ఏఐనోట్ బుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 25 పేజీలు ఉండే ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుమన్ బాలబొమ్మ సృష్టించారు. టెక్నాలజీని ఉపయోగించి చేతిరాతను డిజిటల్ టెక్స్ట్‌గా మార్చే వినూత్న ఆలోచన ఆచరణలో పెట్టి అందర్నీ ఆశ్చర్య పరిచారుడు సుమన్. తాను రూపొందించిన పరికరం అందరికీ అందుబాటులో ఉండాలనే ఆలోచనతో దీని ధరను కూడా కేవలం రూ.999కే ఆయన అందుబాటులో ఉంచారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, ప్రొఫెషనల్స్, క్రియేటివ్ వ్యక్తులకు ఒక ఇదొక సంపూర్ణ సొల్యూషన్‌గా మారనుంది. ఈ సందర్భంగా సుమన్ బాబొమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం టాప్ సిటీలు, ఇన్నోవేషన్‌ను ఇష్టపడే సంస్థలను టార్గెట్ చేసినా, త్వరలో చిన్న టౌన్లు, ప్రభుత్వ పాఠశాలలు, పల్లెటూళ్లకు కూడా దీన్ని తీసుకెళ్లాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం లోకల్ భాషల్లో ట్రైనింగ్ ఇస్తూ, అందరికీ ఈ టెక్నాలజీని పరిచయం చేస్తామన్నారు. రీ నోట్ కి దుబాయ్, జపాన్ వంటి దేశాల్లో జరిగిన టెక్ ఈవెంట్లలో సూపర్ రెస్పాన్స్ వచ్చిందని ఆయన తెలిపారు. జపాన్ ప్రభుత్వం సబ్సిడీ కూడా ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. మన దేశంలో గూగుల్, కేంద్ర ఐటి శాఖ కలిసి గుర్తించిన టాప్ 100 యాప్స్‌లో ఇదీ ఒకటి అని ఆయన తెలిపారు. ఇండియన్ టెక్నాలజీ ప్రపంచాన్ని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఇదే నిదర్శనమని సుమన్ చెప్పుకొచ్చారు.

# వైయస్ జగన్‌ను అడ్డుకునేందుకు ఇంతగా దిజారిపోవాలా?:

## కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఫైర్

నెల్లూరు:నెల్లూరులో మాజీ సీఎం వైయస్ జగన్‌ను అడ్డుకునేందుకు చంద్రబాబు నేతృత్వం లోని కూటమి సర్కార్ ఇంతగా దిగజారిపోవాలా అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. నెల్లూరు లోని వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎప్పుడూ చూడని విధంగా రోడ్లను తవ్వి జనంను ఆపాలని ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లు అడ్డం పెట్టి అభిమానులను వైయస్ జగన్‌కు దూరం చేయాలనుకోవడం చంద్రబాబు అవివేకమని అన్నారు. లాఠీచార్జ్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు పోలీసులను దుర్మార్గంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్‌కు ఉన్న ప్రజాధరణను ఆవగింతైనా తగ్గించలేకపోయారని అన్నారు.

ఇంకా ఆయనేమన్నారంటే...మా పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డిలను పరామర్శించడానికి మాజీ సీఎం వైయస్ జగన్ నెల్లూరు పర్యటనకు వస్తుంటే కూటమి నాయకులు తట్టుకోలేకపోయారు. ఆంక్షల పేరుతో చివరి వరకు ఆయన పర్యటనను అడ్డుకోవాలని చూశారు. చివరికి అది సాధ్యం కాకపోవడంతో ఆయన కోసం వచ్చే వేలాది మంది అభిమానులను పోలీసులతో బెదిరించి, భయపెట్టి రోడ్ల మీదకు రాకుండా చేయడానికి ఆఖరి క్షణం వరకు ప్రయత్నించారు. హెలిప్యాడ్ దగ్గర, జైలు వద్ద, ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి విచిత్రమైన ఆంక్షలు సృష్టించి జగన్ పర్యటనకు ప్రజలెవరూ రాలేదని మీడియాలో చూపించే ప్రయత్నం చేసిన కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.

# కేసీఆర్ డైరక్షన్ లో కవిత...?

మెదక్, ఆగస్టు 1, (న్యూస్ పల్స్)

కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు భేటీలో ఏం జరిగింది. ఏ విషయాలపై ప్రధానంగా చర్చ జరిగింది అనే విషయంలో ఆసక్తికరమైన వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మిగతా విషయాలపై ఏం చర్చ జరిగినా, ప్రధానంగా జాగృతి అధ్యక్షురాలు, తన చెల్లెలు కవితపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ కు కేటీఆర్ అడిగారని, ఆ విషయంపై



కేసీఆర్ ససేమిరా అనడంతో తండ్రి, కొడుకు మధ్య అభిప్రాయ బేధం నెలకొందని మీడియా కథనాలు రావడంతో తెరవెనుక ఏం జరుతుందని ఆసక్తికరమైన చర్చ ఊపందుకుంది. అది ఏ పరిస్తితులకు దారి తీస్తుందో అని పార్టీలో గందరగోళం ఆవరించింది. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ స్టాండ్, స్థానిక సంస్థల ఎన్నికలకు ఏవిధంగా సంసిద్ధం కావాలి అనే విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది. అయితే బీసీలకు 42 రిజర్వేషన్ సాధించే దిశగాకవిత 72 గంటల పాటు దీక్ష చేస్తానని ప్రకటించడంపై కూడా చర్చిస్తూ, పార్టీ నిర్ణయాల కన్నా ముందే కవిత దూకుడు ప్రదర్శించడంపై కేటీఆర్ కొంత అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారిందని, ఆమె దూకుడుకు కళ్ళెం వేయకుంటే పార్టీలో గందరగోళం చోటు చేసుకుంటుందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్, కేసీఆర్ కు సూచించగా, ఆ విషయం తనకు వదిలివేయండి. మిగతా విషయాలు చూసుకోవాలని కేసీఆర్ చెప్పినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. అయితే కేసీఆర్ తన కూతురైన కవితను ఎందుకు వెనకవేసుకు వస్తున్నాడు, దీని వెనుక ఏదైనా వ్యూహరచన జరుగుతోందా అనే కోణంలో చర్చ జరుగుతోంది. కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చేనాటికి ముందునుంచే కవిత, కేసీఆర్ కు కూతురుగానే కాకుండా రాజకీయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. పార్టీలో ఏ నిర్ణయమైనా, కవితకు తెలియకుండా జరగలేదని, పార్టీ టిక్కెట్లు ఇచ్చే విషయంలో కూడా కవిత చొరవ చూపడం, తన టీమ్ తో ఆశావహులపై సమాచారం తెప్పించుకొని, అభ్యర్థుల ఎంపికల్లో ప్రధాన భూమిక నిర్వహించేవారు. అలాంటి పరిస్థితి నుంచి తనను పార్టీలో ప్రాముఖ్యత తగ్గించేలా వ్యవహరించడంపై ఆమె కినుక వహించింది. కానీ కేసీఆర్ మాత్రమే తమ నాయకుడని, మిగతా వారెవరు తనకు లెక్కలోకి రారని అర్థమయ్యే రీతిలో మీడియాలో బహిరంగంగానే ఆమె మాట్లాడడం, కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయని ఆమె కామెంట్ చేయడం, ఆ విషయంలో పార్టీ ఆమెను ప్రశ్నించే ధైర్యం చేయలేకపోవడానికి కారణం కేసీఆర్ ఆమెకు అండగా ఉన్నారని చర్చ జరిగింది. గతంలో కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలనే, సూచనలు, ప్రతిపాదనలను కూడా కేసీఆర్ ఒక మాటతో చర్చకు తెరదించారు. ఈ విషయంలో కూడా కవిత సూచన మేరకే కేసీఆర్ ఆ విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కేసీఆర్ తీసుకునే ప్రతీ నిర్ణయం వెనుక కవిత ప్రమేయం ఉన్నట్లుగా ప్రచారం జరిగింది. అయితే కవిత స్వయం ప్రకటిత నిర్ణయాలు చేస్తుందా లేక కేసీఆర్ ఆమె వెనుక ఉండి నడిపిస్తున్నారా అనే అనుమానాలు పార్టీలో వ్యక్తమౌతున్నాయి.

# పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సబితా ఎమ్మెల్యే...

మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో పెన్షన్ల ను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత , మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. మైదుకూరు మున్సిపాలిటీలో ఇన్చార్జి మంత్రి సవితమ్మ గారి చేతుల మీదులుగా పెన్షన్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం మైదుకూరు లో 35 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. కొత్తగా మైదుకూరు కు 606 నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. 4000 రూపాయల పెన్షన్ ఇచ్చే చరిత్ర దేశంలో లేదన్నారు. వైసిపి ప్రభుత్వం లో అర్హత లేని వారికి పెన్షన్ ఇచ్చారన్నారు.. అర్హత లేని వారిని మాత్రమే పెన్షన్లు తీసివేశాం , అది మాజీ శాసనసభ్యుడు గమనించాలన్నారు. పెన్షన్లు ఇవ్వడం లేదన్నది కరెక్ట్ కాదు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తా మన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఒక రూము బాడుగకు ఇచ్చారు.. యాక్షన్ లో తీసుకున్న రూము లో చాపలు, చికెన్ వంటివి అమ్మడం ఏంటని ఆయన ప్రశ్నించారు.. పక్కనే స్కూలు ఉండటం వల్ల చాలా ఇబ్బంది ఉందన్నారు. వారిపై మాకు కక్ష్యలేదన్నారు. ఇదమడక వద్ద రోడ్లో డాబాను తీసేస్తే విమర్శిస్తున్నారు.. ఆ డాబా వద్ద ఎంతోమంది చనిపోయారన్నారు. మేము ఎవరి కడుపు కొట్టము, కక్ష్య సాధింపు చేయమని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి చేస్తున్నము సలహాలు ఇవ్వండి. మరింత అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు.. మైదుకూరు అభివృద్ధికి సీఎం చంద్రబాబు ?220 కోట్లు హామీ ఇచ్చారు. 100 కోట్లు శాంక్షన్ ప్రాసెస్ జరుగుతున్నాయన్నారు.

# ఆ బ్యాగ్ లు నిషేధం

హైదరాబాద్, ఆగస్టు1,

హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిలో భాగంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేధించేందుకు రెడీ అవుతున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో ఈ కార్యక్రమం మొదలు కానుంది. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు మినహాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం.. హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది. దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది. హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దీని కోసం 2007 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటి వరకు అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు. అయితే ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్ వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి వస్తే నగరంలో చాలా సమస్యలు తగ్గుతాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి.. వరద సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అంటున్నారు. అలానే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మినహాయింపులు ఉంటాయని కమిషనర్ తెలిపారు.

# స్పీకర్ కోర్టులోకి అనర్హత అంశం

హైదరాబాద్, ఆగస్టు1,

భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ లోకి వెళ్ళిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు గురువారం వెల్లడించిన తీర్పు పెద్ద ఆశ్చర్యం అనిపించలేదు. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విధించాలని భారత రాష్ట్ర సమితి తెగ ఉత్సాహపడుతున్నప్పటికీ.. వారి ఉత్సాహానికి తగ్గట్టుగా సుప్రీంకోర్టు వేగంగా నడుచుకోలేకపోయింది. తన పరిధిలో తీర్పు మాత్రమే ఇచ్చింది. అంతిమంగా ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని.. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. అంటే అంతిమంగా బంతిని స్పీకర్ కోర్టులో వేసింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ సుప్రీంకోర్టు చెప్పినట్టుగా నిర్ణయం తీసుకుంటారా.. అది అసలు సాధ్యపడదు. గతంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు స్పీకర్ గా శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి టిడిపిని, కాంగ్రెస్ పార్టీని ఉతికి ఆరేసింది. అసలు శాసనసభలో ప్రతిపక్షం అనేది లేకుండా చేసింది. నిండు శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. "వాళ్లంతట వాళ్ళు మా పార్టీలోకి వస్తే మేము ఏం చేయగలం.. వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలను వారే కాపాడుకోవాలి" అని కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అదే గులాబీ దళపతి ఆధ్వర్యంలో పార్టీ అనర్హత వేటు విధించాలని కోరుతోంది. దీనినే దెయ్యాల వేదాలు వల్లించడం అంటారేమో. రెండు పర్యాయాలు భారత రాష్ట్ర సమితి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాదు.. అంతకుముందు కాంగ్రెస్ వల్ల బాధిత పక్షం లాగా మారిపోయింది. దుగ్యాల శ్రీనివాసరావు వంటి ఎమ్మెల్యేలు వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాటి తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు.. అప్పట్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై భారత రాష్ట్ర సమితి ఈ స్థాయిలో గనుక ఆందోళన సాగిస్తే.. పరిస్థితి మరో విధంగా ఉండేదేమో. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పింది కాబట్టి.. భారత రాష్ట్ర సమితి కోరుకున్నట్టుగా తెలంగాణ ప్రభుత్వ స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని ఆశించడానికి లేదు. ఎందుకంటే చట్టంలో లొసుగులు చాలానే ఉన్నాయి. పైగా స్పీకర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి. అలాంటప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా..ఆ ఆరుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలు వస్తాయని.. అందులో గెలుస్తామని భారత రాష్ట్ర సమితి ఆశపడుతోంది గాని.. అలాంటి సన్నివేశం ఇప్పుడే కాదు ఇక ముందు కూడా జరగదు. ఎందుకంటే గత భారత రాష్ట్ర సమితి ఇతర పార్టీలో చెందిన ఎమ్మెల్యేలను ఏ విధంగా అయితే తమ పార్టీలో చేర్చుకుందో.. అదేవిధంగా తాము కూడా ఆ పార్టీ చెందిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఏతా వాతా భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో, తన అనుకూల మీడియాలో గొప్పగా చెప్పుకోవచ్చు.. కానీ అలాంటి అవకాశాన్ని రేవంత్ రెడ్డి ఇవ్వడు. ఇచ్చే అవకాశం కూడా లేదు. కొద్ది రోజులపాటు దీని గురించి గులాబీ నేతలు గాయిగత్తర చేస్తారు. ఇప్పుడెలాగూ స్థానిక ఎన్నికలు లేవు కాబట్టి.. భారత రాష్ట్ర సమితికి కాస్త టైంపాస్.. అంతే అంతకుమించి ఏమీ లేదు..

వారికి నో ఎంట్రీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఇక పార్టీలోకి అనుమతించే ప్రసక్తి లేదని చెబుతున్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను ఇక మళ్లీ తిరిగి వచ్చినా తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్ పై తీర్పు వెలువడి మూడు నెలల్లో తేల్చాలని స్పీకర్ ను ఆదేశించడంతో ఉప ఎన్నికలు వస్తాయని నమ్ముతున్నారు. ఉప ఎన్నికలు వచ్చినా, 2028లో జరిగే ఎన్నికల్లోనైనా ఈ పది మంది ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మొత్తం పది మంది చేరడంతో వారిపై బీఆర్ఎస్ నేతలు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ మూడు నెల్లలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు... స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు పార్టీ మారిన వారిలో ఉన్నారు. అయితే వీరిలో ఏ ఒక్కరికీ టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదే పదే చెబుతున్నారుఅయితే పది మంది ఎమ్మెల్యేలల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ లోకి రావడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈమేరకు మధ్యవర్తుల ద్వారా సంకేతాలు పంపించారట. బీఆర్ఎస్ లోనే తమకు గెలుపు కానీ, రాజకీయ భవిష్యత్ ఉంటుందని భావించిన పార్టీ నేతలు తిరిగి కారు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కేసీఆర్ అంగీకరించినా కేటీఆర్ మాత్రం వారి తిరిగి చేరికకు అంగీకరించడం లేదు. మరొకవైపు మొహమాటంగా లేకుండా కేటీఆర్ మొహం మీదనే చెప్పేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయిన వారిని తిరిగి తీసుకునేది లేదని, ఆ నియోజకవర్గాల్లో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి రాజీనామా..

బ్రహ్మంగారిమఠం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షుడు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు ఆయన చేసిన రాజీనామా పత్రాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రఘు రామ్ రెడ్డిలకు పంపించారు. ఆ రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి కోరారు..కొన్ని అనివార్య కారణాలవల్ల తాను రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు..

# శ్రీ ఈశ్వరీదేవి మఠానికి పది లక్షల చెక్కును అందజేసిన టిటిడి యువనేత కానాల మల్లికార్జున్ రెడ్డి..

బ్రహ్మంగారిమఠం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని సాక్షాత్తు పరమేశ్వరి స్వరూపిణి అయిన జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి పది లక్షల రూపాయల విరాళాన్ని ఇస్తామని చెప్పిన మేరకు ఆమొత్తాన్ని టీడీపీ మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెలితే కడవ జిల్లా బ్రహ్మంగారిమఠంలో వెలసినటువంటి జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సమక్షంలో శ్రీఈశ్వరీదేవి మఠం ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమారస్వాములవారికి,ఆలయ కార్య నిర్వాహక అధికారి బి.వీ.జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో బ్రహ్మం గారిమఠం మండల డి. అగ్రహారం గ్రామ వాస్తవ్యులు టీడీపీ మండల యువనాయకులు కానాల మల్లి కార్జున రెడ్డి,వారి ధర్మ పత్ని శ్రీమతి కానాల మాధవీరెడ్డి ల చేతుల మీదుగా పది లక్షల రూపాయల విరాళాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మరియు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డిని వారి సతీమణి కానాల మాధవీరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అటాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ కుమార్ స్వాములవారులు మాట్లాడుతూ ఈశ్వరి దేవి మఠం నిర్మాణానికి గాను ఎంతమంది భక్తులు ముందుకు వచ్చి విరాళాలు అందజేసి తద్వారా అమ్మవారి ఆలయం పునర్ నిర్మాణంలో పాలు పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు నాగయ్య, లగసాని గంగరాజు,మస్తాన్,గుజ్జు రామాంజనేయులు,పుట్టాల శివ యాదవ్,యర్ర నాగు ఓబయ్య,నాగిపోగు మధు తదితరులు పాల్గొన్నారు.

# కోతిరాళ్ల గ్రామంలో 3 డెంగ్యూ కేసులు నమోదు

పత్తికొండ

పత్తికొండ మండలం కోతి రాళ్ల గ్రామంలో రెండు డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులు కోతి రాళ్ల గ్రామానికి చెందిన వినోద్ (8) అరవింద్ (7) కు నమోదు అయ్యాయి. దీంతో గ్రామం ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామం లో ఎక్కడ చూసినా మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణకు మున్సిపాలిటీ అధికారులు ఫాగింగ్ చేయడం లేదని వెంటనే దోమల నివారణ చేపట్టి డెంగ్యూ భారీ నుంచి కాపాడాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# శరవేగంగా సాగుతున్న ఖైరతాబాద్ గణనాధుడి పనులు

హైదరాబాద్, ఆగస్టు 1

గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో భాగ్యనగరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఖైరతాబాద్ బడా గణేశుడు ఈసారి 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి'గా 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. విగ్రహ తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయి. పర్యావరణ హితమైన మట్టి, సహజ రంగులతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. భారీ వర్షాల నుంచి రక్షణ కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. ఆగస్టు 27న వినాయక చవితి జరగనుండగా, లక్షలాది మంది భక్తుల కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. గణేష్ ఉత్సవాలు దగ్గర పడుతుండటంతో.. భాగ్యనగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది. ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం భక్తులకు స్వామివారు ' శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి 'గా దర్శనమివ్వనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ విగ్రహం 69 అడుగుల భారీ ఎత్తుతో రూపుదిద్దుకుంటుంది. ప్రస్తుతం మేకింగ్ పనులు జరుగుతున్నాయి. వీటి తర్వాత కలర్స్ విగ్రహానికి కలర్స్ వేయనున్నారు. ప్రతి సంవత్సరం వలే.. ఈ సారి కూడా మూడు నెలల ముందుగానే కర్రపూజతో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిత్యం 50 మందికి పైగా శిల్పులు, కళాకారులు అహర్నిశలు శ్రమిస్తూ.. ఈ భారీ విగ్రహానికి ప్రాణం పోస్తున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, మట్టి, సహజ రంగులు, కర్ర వంటి పర్యావరణ హితమైన పదార్థాలతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. ఇది నిమజ్జనం సమయంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూస్తుంది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. వర్షం నుంచి విగ్రహాన్ని, పనిముట్లను రక్షించడానికి ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో గణపతిని రూపొందించడం ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేకత. ఈ సంవత్సరం 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి' అనే పేరులోనే ప్రపంచ శాంతి, సామూహిక శక్తి అనే సందేశం దానిలో దాగి ఉంది. సంవత్సరాల మాదిరిగానే.. ఈ ఏడాది కూడా లక్షలాది మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి దర్శనానికి తరలివచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని, భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని కమిటీ సభ్యులు, పోలీసులు



ప్రణాళికలు రచిస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి, సురక్షితమైన దర్శనాన్ని కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. గణేష్ చతుర్థి రోజున విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం, అనంత చతుర్దశి నాడు నిమజ్జనం కోసం భారీ క్రేన్‌ల సహాయం తీసుకోనున్నారు. హుస్సేన్‌సాగర్‌లో సురక్షితమైన, పర్యావరణ హితమైన నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సంవత్సరం వినాయక చవితి ఆగస్టు 27వ తేదీన జరుపుకోనున్నారు. ఇంకా దాదాపు నెల రోజుల సమయం ఉంది. ఆగస్టు 20వ తేదీ నాటికి దాదాపు పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఖిల్లా రోప్ వే తో పర్యాటక అభివృద్ధి:జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ) ఆగష్టు 01:ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు,బల్లెపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానయ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి (భారత శక్తి ప్రతినిధి)ఆగస్టు 1 :ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని, వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని, గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం,ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం, నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో, గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం,ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులువినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# బెలుం సింగవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ...

కొలిమిగుండ్ల కొలిమిగుండ్ల మండలంలోని బెలుం సింగవరం గ్రామంలో శుక్రవారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ వెల్ఫేర్ లావణ్య చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 3000 నుండి 4000 వరకు ఒకేసారి 1000 రూపాయలు పెంచిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా వృద్ధులకు 4వేల రూపాయలు పెన్షన్ ఇవ్వలేదని ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే అది కూడా కూటమి ప్రభుత్వంలోనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద లబ్ధిదారులకు 4000 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మార్పీఎస్ నాయకుడు కృష్ణయ్య అన్నారు.

# తిరుమలలో సోషల్ మీడియా రీల్స్ చిత్రీకరణపై టీటీడీ హెచ్చరిక..




తిరుపతి జిల్లా (భారత శక్తి ప్రతినిధి)ఆగష్టు 1: తిరుమల శ్రీవారి ఆలయం ముందు , మాడ వీధుల్లో ఇటీవల కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు (రీల్స్) చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. తిరుమలలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర ,అసభ్యకర చర్యలు అనుచితం.భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. తిరుమలలో కేవలం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకే పరిమితం కావాలి. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత.టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించడమైనది. తిరుమల పవిత్రతను భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.తిరుమలలో అసభ్యకర వీడియోలు, వెకిలి చేష్టలతో రీల్స్ చేయకుండా తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం, పవిత్రతను కాపాడడంలో సహకరించాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# కాంప్లెక్స్, డి.ఏ.పి, కొంటేనే యూరియా నిబంధన ఎత్తివేయాలి..

**అన్నదాతలను ఎరువుల దుకాణాలు యజమానులు దోపిడీ చేస్తున్నారు.**

**ఖరీఫ్ సీజన్లో యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.**

**మామూళ్ల మత్తులో పట్టించుకోని వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు.**





కడప (భారత శక్తి)ఆగస్టు 1: ఆగస్టు 1వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు, కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ, (మార్క్సిస్టు) సిపిఎం కడప జిల్లా కమిటీ ఎరువుల కొరత పై విలేకరుల సమావేశం నిర్వహించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కాంప్లెక్స్, టిఎపి, కొంటేనే యూరియా ఇస్తారనే నిబంధన వెంటనే ఎత్తివేయాలని, ప్యాకేజీ కొనండి యూరియా తీసుకోండి అన్నది అనవసరంగా రైతుల చేత కొనిపించడమేనని, ప్యాకేజీ వద్దా యూరియా లేదు అని ప్రభుత్వమే రైతులను నిలువు దోపిడీ చేస్తుందని, అప్పుల్లో ఉన్న అన్నదాతలతో ఎరువుల దుకాణదారులు ఆటలాడుకుంటున్నారన్నారు. యూరియా కోసం రైతుల పాట్లుకు ప్రభుత్వమే గురి చేస్తోందని ఆరోపించారు. వ్యవసాయ శాఖ అధికారులు విజిలెన్స్ అధికారులు మామూళ్ల కోసం రైతుల గోడు చెవికి ఎక్కించుకోవడంలేదని ప్రశ్నించారు. ఎరువుల దుకాణదారులు రెచ్చిపోతున్నారని, యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారని, ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు యూరియా అవశ్యకత గుర్తించి రైతులను ఎరువుల దుకాణదారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఎరువుల దుకాణదారుల పట్ల కఠినంగా విజిలెన్స్ అధికారులు వ్యవహరించాలని, తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం రైతాంగానికి నష్టదాయకమన్నారు. నిలవలకు, అమ్మకానికి భారీ వ్యత్యాసం ఉందని ఇది పౌర సమాజం గమనిస్తోందని హెచ్చరించారు. అధికారులపై, పాలకులపై, ప్రభుత్వంపై రైతులకు తీవ్రమైన ఆగ్రహం రాకముందే యూరియా రైతాంగానికి అందుబాటులోకి తేవాలని గుర్తు చేశారు. పంటల సాగుకు కాకుండా ఇతరత్రా అవసరాలకు యూరియా మళ్లించకూడదని డిమాండ్ చేశారు. ఎరువులకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి ఒక్క ఎరువుల దుకాణదారు

ల స్టాక్ రిజిస్టర్ చెక్ చేయాలని, బ్లాక్ మార్కెట్ చేస్తున్న ఎరువుల దుకాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరాకు ఎంపికైన ఏజెన్సీలు





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 01: కామారెడ్డి జిల్లా పరిధిలోని ఆంగన్‌వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ సంస్థలు, సంక్షేమ హాస్టళ్లకు 2025-26 సంవత్సరానికి అవసరమైన కోడి గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో అర్హత పొందిన బిడ్డర్ల ఆర్థిక బిడ్లు ను తేదీ 01-08-2025 న ఉదయం 11:00 గంటలకు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డిలో జిల్లా కలెక్టర్, జిల్లా కొనుగోలు కమిటీ (డిపిసి) చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో, డిపిసి సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవటం జరిగింది.

ఈ సందర్భంగా కోడిగుడ్ల సరఫరాకు ఎంపికైన ఏజెన్సీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ప్రభుత్వ ఉద్దేశం మేరకు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరాకు ఎంపిక చేయడం జరిగిందని. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత బరువుతో కూడిన నాణ్యమైన కోడిగుడ్లని మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఎస్సిడిఓ వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ , డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ అధికారి దయానంద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పుట్టిన రోజు వేడుకలు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 01: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రామారెడ్డి మండలం ఇసన్నపల్లి శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సదాశివ నగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదు మాజీ ప్రభుత్వ సలహాలు నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల ఈరోజు పోరుమామిళ్ల మండలం గానుగపెంట మరియు ఎస్వి రామాపురం గ్రామపంచాయతీల్లో చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు చేస్తూ ఒక్క ఏడాది కూటమిపాలనలో ప్రజలకు ఎంత బాకీ పడ్డారు అనే విషయంపై వైఎస్ఆర్సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి గారు మరియు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వెంగళరెడ్డి .గానుగ పెంట .సర్పంచ్ చిన్నవీరభద్రుడు .మరియు ఎస్ వి రామాపురం సర్పంచ్ బాలయ్య .ఎంపీటీసీ కృష్ణారెడ్డి. వైసీపీ నాయకులు వెంకటయ్య . డాక్టర్ భాష.వెంకటసుబ్బయ్య చిన్న గురయ్యా .సంటయ్య కృష్ణయ్య .రామ లక్ష్మయ్య. కే బాబ. లక్కినేని ఓబయ్య జెకె. నారాయణ .రమణయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలను పరిశీలించిన బిఆర్ఎస్ వి నాయకులు..



సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) ఆగస్టు01:హుజూర్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ కళాశాలలను బి ఆర్ ఎస్ వి హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లె పంగు నాగరాజు ఆధ్వర్యంలో పర్యవేక్షించి, స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్, బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు బంటు సందీప్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ,బనకచర్ల జలదోపిడిని విద్యార్థి లోకం అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి,చంద్రబాబు నాయుడు,చీకటి ఒప్పందాలకు,పచ్చ జెండా ఊపిన నరేంద్ర మోడీ కుట్రలను ప్రజలకు తెలియజేయాలని,బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి లోకం ఏకం కావాలని, ప్రజా సమస్యలతో పాటు విద్యార్థుల సమస్యలపై పోరాటం కొనసాగించాలని, విద్యార్థులకు సూచనలు చేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపకుండా నిర్మిస్తే విద్యార్థులోకం చూస్తూ ఊరుకోదని,రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి హుజూర్నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జింకల భాస్కర్, బిఆర్ఎస్వి నాయకులు శివ నాయక్,షేక్ ఇంతియాజ్, కనుకు జోసెఫ్, సూర్య, వికాస్ లావణ్య,నందిని తదితరులు పాల్గొన్నారు.

# 40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 01: 40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ జిల్లా ప్రజలకు సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా, సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ తదితర సామాన్లు అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు. మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించు కోవాలని సూచించారు. ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ , జనరల్ సర్జన్( శస్త్ర చికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ ( ఎముకల వైద్య నిపుణులు ), ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్. టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము ( స్త్రీ వైద్య నిపుణులు ) తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. చికిత్సలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, అడిషనల్ డి.ఎం.ఈ. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఆర్.ఎం.ఓ లు, వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

# ఆర్టీఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్

## సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది

## ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ) ఆగష్టు 01:జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శుక్రవారం నాడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు.ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని, ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు.సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు.మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు.ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు.అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ,జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖం చూపించాల్సిందే..!

హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇక ముఖ గుర్తింపు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ఎఫ్ఆర్ఎస్, హాజరు అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈఓలు ఆయా ఎంఈఓలు, హెచ్ఎంలను ఆదేశించారు. గత ఏడాది ఫిబ్రవరినుంచి రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా టీచర్ల ముఖగుర్తింపు హాజరును అమలు చేస్తున్నారు. అక్కడ విజయవంతం కావడంతో శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, యూఆర్ఎస్, టీజీఆర్ఈఐఎస్‌లలో అమలు చేయనున్నారు.డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా..ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్, యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్ఎంలు, టీచర్ల, నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలుచేయనున్నా రు. హెచ్ఎంలు తమ సెల్‌ఫోన్‌లోని డీఎస్ఈ యాప్‌లో టీచర్ మా డ్యూల్ టీచర్లకు, నాన్‌టీచింగ్ మాడ్యూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు, పాఠశాల సమయం తదితర వివరాలు అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లలో సంబంధిత యాప్‌లో ఇక ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు. నేటినుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. జియోట్యాగింగ్‌ను కూడా ఇస్తారు. పాఠశాలలోనే ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సి. ఒకవేళ సెలవు పెడితే తప్పనిసరిగా యాప్‌లో రిక్వెస్ట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు డీఈఓలకు డెమో ఇచ్చినట్లు సమాచారం. విద్యార్థులకు ఇప్పటికే ముఖగుర్తింపు హాజరు తీసుకుంటున్నప్పటికీ కొన్నిపాఠశాలల్లో అమలుచేయటంలేదు. ఇందుకు పలు కారణాలు చూపుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల వేళలు ఇలా:పీఎస్‌లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, యూపీఎస్‌లు, హైస్కూళు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటలవరకు పనివేళలున్నాయి. టీచర్లు ఉదయం నిర్దేశించిన సమయం కంటే ముందుగానే, సాయంత్రం విధుల సమయం ముగిశాక అంటే రోజుకు రెండుసార్లు ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సింటుంది. ఇప్పటికే కలెక్టర్ ప్రతీరోజు సమీక్ష:హనుమకొండ జిల్లాలో ఇప్పటికే విద్యార్థులకు తీసుకుంటున్న ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రతీరోజు సమీక్షిస్తున్నారు. హాజరు తక్కువగా ఉన్న పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పుడు టీచర్ల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను సైతం కలెక్టర్ ఏరోజుకారోజు పర్యవేక్షించే అవకాశం ఉంది. మరోవైపు డీఈఓ కార్యాలయాల్లో డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేస్తారు. డీఈఓలు కూడా టీచర్ల అటెండెన్స్‌ను పర్యవేక్షిస్తారు.డుమ్మాకు చెక్‌పడినట్లేనా?విధులకు డుమ్మా కొట్టే కొందరు టీచర్లకు ముఖగుర్తింపు హాజరుతో చెక్‌పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిల్లా కేంద్రాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే టీచర్లు కొందరు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదనే ఆరోపణలున్నాయి. ఆలస్యంగా వెళ్లడం, సాయంత్రం నిర్దేశించిన సమయం కంటే ముందే వెళ్లిపోవడంలాంటివి జరుగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రం నుంచి ఇతర జిల్లాలకు రైలు, బస్సుల ద్వారా, గ్రామీణ ప్రాంతాలకు షటిల్ సర్వీస్ చేసే టీచర్లు ఉన్నారు. ఈ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌తో వారికి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. డీఈఓలతోపాటు హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ అటెండెన్స్‌పై ప్రతీరోజు పర్యవేక్షిస్తారు.

# నైపుణ్య యువతకు పుట్టినిల్లు రాయలసీమ..

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, రాయాలసీమ అంటే ఫ్యాక్షన్ కు పుట్టినిల్లు కాదని, రాయలసీమ అంటే.. నైపుణ్య విలువలకు, పట్టుదల గల యువతకు పుట్టినిల్లు అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రశంశించారు. గురువారం రాత్రి కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో.. రాయల్స్ ఆఫ్ రాయలసీమ (ఖీూఖీ) క్రికెట్ టీమ్ లోగో లాంచింగ్ కార్యక్రమానికి జిల్లా. కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరరై.. ఆయన చేతుల మీదుగా లోగోను, థీమ్ సాంగ్ వీడియోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 8 నుండి 23వ తేదీ వరకు విశాఖలో జరిగే ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొనే.. రాయలసీమ క్రికెట్ టీమ్ కు సంబంధించి రాయల్స్ ఆఫ్ రాయలసీమ అనే పేరుతో.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫ్రాంచీస్ ప్రాతినిత్యం వహిస్తోందన్నారు. నలుగురు ఐపీఎల్ క్రీడలకు ఎంపికైన నలుగురు క్రీడాకారులతో కలిసి ఒక టీమ్ ఈ రోజు ఒక రాష్ట్ర స్థాయి మ్యాచ్ లో పాల్గొంటున్న అందుకు అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రధాన్యతనునిస్తూ.. క్రీడాలకు అత్యంత ప్రాధాన్యతను ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఇలాంటి క్రికెట్ స్టేడియాలను, క్రీడా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. గతంలో రాయలసీమ అంటే.. సినిమాల్లో చూపినట్లు కాకుండా... పౌరుషానికి, పట్టుదలకు పుట్టినిల్లు అని గుర్తు చేశారు. రాయలసీమలో ఇలాంటి క్రికెట్ స్టేడియం వుండటం అదికూడా కడపలో ఉండటం మన జిల్లా యువతకే కాకుండా రాయల సీమ యువ క్రీడాకారులకు సువర్ణ అవకాశం అన్నారు. రాయలసీమ ప్రాంతాల యువతకు అవకాశాల కొరత తప్ప.. టాలెంట్ లో ఏ మాత్రం కొరత లేదన్నారు. విశాఖలో జరిగే ఏపీఎల్ మ్యాచ్ లో రాయల్స్ ఆఫ్ రాయలసీమ టీమ్ ఖచ్చితంగా విజయ ఢంకా మోగిస్తుందనే ఆశాభావాన్ని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ తోపాటు.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్ శ్రీధర్, కో. చైర్మన్ రాజారెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కడప స్టేడియం చైర్మన్ శ్రావణ్ రాజ్ రెడ్డి, కెఎస్ఆర్ఎం విద్య సంస్థల చైర్మన్ చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కోచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మిక సోదరులకు అండగా ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా..



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగస్టు1:ఆటో కార్మికుల కార్పొరేషన్ వారి సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు.ఆటో కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు , తాడు అధ్యక్షుడు రవికుమార్.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధి లోని చింతగట్టు క్రాస్ రోడ్డు వద్ద న్యూ కాకతీయ ఆటో యూనియన్ చింతగట్టు, మునిపల్లె, సుభాస్ నగర్ గ్రామాల ఆటో కార్మికులకు కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ శ్రీనివాస్ ఆటో కార్మికులకు శుక్రవారం చొక్కాలు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు , తాడు అధ్యక్షుడు గుడిమల్ల రవి కుమార్.తొలుత ఆటో కార్మిక సోదరులు ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా యూనియన్ వారు ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీ స్వయంగా ఆటో నడిపి ప్రారంభించారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:- ...

ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వం ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తా అని హామీలకే పరిమితమైందన్నారు కానీ నేడు ప్రజాప్రతితం ఏర్పడక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో కార్మిక సోదరులకు 12,000 ఇచ్చే యోచన సన్నహాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. నాడు సాధనకై ఉద్యమం నిర్వహించి ఆటోలు బంద్ చేసి సకలజనుల సమ్మె భాగస్వామిలవుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తమ వంతు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హసన్పర్తి మండల కేంద్రంలో ఆటో కార్మిక సోదరులు ఎక్కువ స్థాయి ఉన్నారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటూమన్నారూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వారికి కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామనీ సందర్భంగా ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు..

గత 10సం. రాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు ఆటో కార్మికులను పట్టించుకోకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత బస్ ప్రయాణం పెట్టీ ఆటో కార్మికుల పొట్టగొట్టారని ఆటో కార్మిక సోదరులను రెచ్చ కొడుతూ వారి రాజకీయ పబ్బం కోసం ఆటో కార్మికులను వాడుకుంటున్నారన్నారు. కావున ఆటో కార్మిక సంఘాలు కార్మికులు మాయమాటలను నమ్మొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు....ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కాకతీయ గడ్డ నుండే బీసీల రిజర్వేషన్ల ఉద్యమం..జాజుల శ్రీనివాస్ గౌడ్



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు1:బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటే కాకతీయ గడ్డ నుండే తెలంగాణ తరహాలో బీజేపీ పై ఉద్యమం చేయాల్సి వస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.ఈ రోజు కాకతీయ విశ్వవిద్యాలయంలో బీసీ మేధావులు ఏర్పాటు చేసిన సదస్సులో బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొనుటకు ముందుగా దూరవిద్య కేంద్రం ప్రాంగణంలోని పూలే దంపతులకు పూల మాల వేసి,అనంతరం సభలో మాట్లాడుచూ ఎప్పుడో 1931లో చేసిన కులగణనతో విద్య,ఉద్యోగ,రాజకీయ అవకాశాల్లో ఓబీసీలకు నష్టం జరిగిందని,ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన మాదిరిగా కులగణన చేసిందని,42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండానే ఎన్నికలకు వెళ్ళితే పుట్టగతులు ఉండయని ఏఐసీసీ కార్యాలయం ముట్టడించడం మూలాన దిగివచ్చి శాసనసభలో తీర్మానం చేసి పంపితే బీజేపీ మూడునెలలుగా ఆమోదించకుండా ముడ్డికింద పెట్టుకొని రాష్ట్రంలో ధర్నా చేస్తామని తొండి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు.మండల్ కమిషన్ నుండి నేటి రిజర్వేషన్ల అమలు వరకు బీసీలకు వ్యతిరేకంగా పని చేస్తుందని,ముస్లింల పేరుతో బడుగులకు మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, దేశంలో పార్లమెంట్ అత్యున్నత సభ అయినప్పుడు సవరణ చేసుకునే అధికారం మీకు ఉంది కదా? ఈ డబ్ల్యూఎస్ లో లేని ముస్లిం లొల్లి కేవలం బీసీల రిజర్వేషన్లకు ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు.ఇదేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్ సైతం రాజ్ భవన్ లో ఆమోదానికి నోచుకోక పోవడానికి బీజేపీ అసంబద్ధ వైఖరే కారణమని,కనీసం ఫ్లోర్ లీడర్ పదవి కూడా ఇవ్వకుండా బీసీలపై ధర్నా పేరుతో కపట ప్రేమ నాటకం 60శాతం ప్రజలు గమనిస్తున్నారని,2028 ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెడుతారని హెచ్చరించారు.

ఇక బీఆర్ఎస్ వైఖరి నవ్విపోదురు కాక నాకేంటి సిగ్గు అన్నట్లు 8వతేది కరీంనగర్ బీసీల శంఖారావం పేరుతో దగా చేయడానికి ముందుకు వస్తుందని, అయితే దశాబ్దం కాలంపాటు అధికారంలో ఉండి స్థానిక సంస్థల్లో 34శాతం ఉన్న రిజర్వేషన్లు 18 శాతంకు తగ్గించిన ఘనత కేసీఆర్ ది కాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసిన బీసీల కులగణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం మరోమారు నయవంచనకు గురి చేయడానికి బయలుదేరిందని బీసీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.సమావేశ అధ్యక్షులు బీసీ యూనిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చెలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో నిక్షిప్తంగా ఉన్న ప్రాతినిధ్య ,ప్రజాస్వామ్యంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం విస్తృత చర్చలు చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించే విధంగా బిసి భావజాల వ్యాప్తికి కార్యాచరణ రూపొందించామని తెలిపారు.ఈ సమావేశ కోఆర్డినేటర్ ,ఫూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ బీసీలను ఓట్లకోసం కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములుగా చేసేందుకు మూడు పార్టీలు కృషిచేయాలని హితవుపలికారు.దశాబ్దంగా కులగణన చేయకుండా జాప్యం చేసిన కేంద్ర ప్రభుత్వం,కాంగ్రెస్ కులగణన రాజ్యాంగబద్ధంగా లేదని మాట్లాడడం బీజేపీ దివాళాకోరుతనానికీ పరాకాష్ట అన్నారు.ఆర్డినెన్స్ తెచ్చిన రోజు రంగులు పూసుకున్న కేసీఆర్ తనయ రిజర్వేషన్లు తగ్గించిన నాడు నోరుమెదపలేదని దుయ్యపట్టారు.

తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య కూరపాటి వెంకట నారాయణ మాటలాడుచూ బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు ఎవరిని వదిలిపెట్టేది లేదని,దాని కోసం బీసీ ఐక్య ఉద్యమాలు అవసరం అన్నారు.

ఈ నేపథ్యంలో, సంఘాలు ఈ ప్రతినిధి నివేదనను తీర్మానాలతో కలిపి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి వినమ్రంగా సమర్పించేందుకు సభ తీర్మానం చేసింది.నివేదనలో 2025 సంవత్సరానికి సంబంధించి తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీలు) కోసం విద్య, ఉపాధి రాజకీయ ప్రాతినిధ్యం రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. 2025లో తెలంగాణ శాసనసభ ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం మంజూరు చేయాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం విద్యా , ఉపాధిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,2. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంతో ప్రాతినిధ్య ప్రజాస్వామ్య సూత్రాలను రక్షించేందుకు తమిళనాడు నమూనాలోనూ రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని.తీర్మాణం చేయడం జరిగింది ఈ అత్యంత కీలకమైన అంశాలను పట్టించుకుని, భారత రాజ్యాంగంలో నిక్షిప్తంగా ఉన్న ప్రాతినిధ్య ప్రజాస్వామ్య విలువలను రక్షించేందుకు అవసరమైన శాసన, పరిపాలనా చర్యలు తక్షణమే ప్రారంభించాలని సభ వినయపూర్వకంగా కోరింది.ఈ కార్య క్రమంలో రిటైర్డ్ ఆచర్యల సంఘం ప్రధాన కార్యదర్శి ఆచార్య వడ్డె రవీందర్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవి కృష్ణ, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య,పాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి ,జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పాస్ నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, బాబు యాదవ్ ,బీసీ జాక్ నాయకులు డాక్టర్ తిరుణహరి శేషు,ఆచార్య విజయ బాబు, ఆచార్య కట్ల రాజేందర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ రాధికా రాణి, డాక్టర్ సుజాత, డాక్టర్ గడ్డం కృష్ణ,డాక్టర్ నాగయ్య,డాక్టర్ బ్రహ్మయ్య,అరగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి ల సభ్యత్వాన్ని రద్దు చేయాలి

హైదరాబాద్

ఇద్దరు ఎమ్మెల్యే సభ్యత్వాలను రద్దు చేయాలని ఓయూ విద్యార్థి ఉద్యమ నేత కోట శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసారు. గత ఎన్నికల్లో మామ అల్లుళ్ళు తప్పుడు అఫిడవిట్లు సమర్పించారు. మామ అల్లుళు ళ్ల పలు ఆస్తులను అఫిడవిట్లలో చూపించలేదు. 2023 ఎన్నికల్లో చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, తప్పుడు ఎన్నికల అఫిడవిట్ దాఖలు చేశారని అన్నారు.

మల్లారెడ్డి సుమారు 200 కోట్ల విలువైన పోచంపల్లి, కండ్ల కోయ, దూలపల్లి గ్రామాల లోని 21 ఎకరాల భూమిని చూపించలేదు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దూలపల్లి గ్రామంలోని సుమారు 100 కోట్లకు పైగా విలువైన 2 ఎకరాల భూమిని ఎన్నికల అఫిడవిట్ లో చూపించలేదు. ఎలక్షన్ కమిషన్ ను తప్పుదారి పట్టించి ప్రజలను వంచించారు. ఇద్దరు ఎమ్మెల్యేల విషయంలో హైకోర్టును ఆశ్రయిస్తాం. మల్లారెడ్డి అక్రమాలు చాలా ఉన్నాయి త్వరలోనే బయట పెడతాం. సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం తమ వద్ద ఉంది. తప్పుడు అఫిడవిట్ లు సమర్పించిన మామ అల్లుడు ఎమ్మెల్యే లు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి సభ్యత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తామనిఅన్నారు.

# సుప్రీంలో టెల్కోలకు షాక్.. వొడాఫోన్ ఐడియా షేర్లు డౌన్

టెలికాం సంస్థలకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సర్దుబాటు చేసిన స్థూల రాబడి బకాయిల నుంచి ఊరట కల్పించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీంతో వొడాఫోన్ ఐడియా షేర్లు కుప్పకూలాయి. సోమవారం ఇంట్రాడేలో వీఐ షేర్లు 10 శాతం క్షీణించాయి. మధ్యాహ్నం 1:50గంటల సమయంలో ఎన్ఎస్ఈలో షేర్లు 8.28 శాతం నష్టంతో కదలాడుతున్నాయి.

ఏజీఆర్ బకాయిలపై వడ్డీ, పెనాల్టీలు, పెనాల్టీలపై వడ్డీ నుంచి తమకు మినహాయింపు కల్పించాలని టెలికాం సంస్థలు వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్, టాటా టెలీ సర్వీసెస్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై




విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ నిర్ణయంతో టెలికాం సంస్థలపై భారం పడనుందన్న భయంతో షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. వీఐ షేర్లు నష్టాల్లో ట్రేడవుతుండగా.. భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ఫ్లాట్‌గా కదలాడుతున్నాయి.

# కో-లివింగ్ ఆపరేటర్ల విస్తరణ జోరు

దిల్లీ: దేశంలో కో-లివింగ్ ఆపరేటర్ల విస్తరణ జోరు కొనసాగుతోంది. 2015 తర్వాత గత పదేళ్లలో ఈ సంస్థలు 980 మిలియన్ డాలర్ల(దాదాపు రూ.8,300 కోట్లు) సమీకరించాయని స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ కొలియర్స్ ఇండియా వెల్లడించింది. అద్దె వసతులకు గిరాకీ పెరగడమే ఇందుకు కారణమని పేర్కొంది. భారత కో-లివింగ్ మార్కెట్ స్థిరమైన వృద్ధి సాధిస్తోందని, గత కొన్నేళ్లలో గిరాకీ బలంగా పుంజుకుందని తెలిపింది. ప్రథమ శ్రేణి, ఎంపిక చేసిన ద్వితీయ శ్రేణి నగరాల్లో విస్తరణ కోసం ఆపరేటర్లు సిద్ధమవుతున్నట్లు వివరించింది. 'భారత కో-లివింగ్ రంగం తదుపరి దశ వృద్ధిలోకి వెళ్తోంది. బలమైన భౌగోళిక మూలాలు, ఫ్లెక్సిబుల్, కమ్యూనిటీ కేంద్రీకృత జీవనానికి ప్రాధాన్యత పెరగడం ఇందుకు కలిసొస్తున్నాయి' అని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ వెల్లడించారు.



వ్యవస్థీకృత కో-లివింగ్ మార్కెట్‌లో దాదాపు 3 లక్షల పడకలు ఉన్నట్లు కొలియర్స్ అంచనా వేసింది. భారీగా నిధుల సమీకరణ ద్వారా పెట్టుబడిదార్ల విశ్వాసం, దీర్ఘకాలంలో వృద్ధి సత్తాను చూపుతున్నాయి. 2018, 2019లో కో-లివింగ్ రంగం 205 మి.డాలర్లు, 220 మి.డాలర్లు చొప్పున సమీకరించాయి. 2021లో ఇవి 142.1 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సంప్రదాయ నివాస ఆస్తులపై 2-5 శాతం రాబడి వస్తుంటే, కో-లివింగ్ ద్వారా దాదాపు 10 శాతం ప్రతిఫలాన్ని సంస్థాగత మదుపర్లు పొందుతున్నారు.

# స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు భళా

దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశం నుంచి ఎక్కువగా ఎగుమతి అయిన వస్తువుల్లో స్మార్ట్‌ఫోన్లు అగ్రస్థానంలో నిలిచాయి. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాల ఎగుమతుల బిల్లు కంటే అధిక విలువైన స్మార్ట్‌ఫోన్లే వివిధ దేశాలకు తరలి వెళ్లాయి. గత మూడేళ్ల వ్యవధిలో అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 5 రెట్లు అధికం కాగా, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. 2024-25లో భారత స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 55% వృద్ధితో 24.14 బిలియన్ డాలర్ల (రూ.2 లక్షల కోట్ల)కు చేరాయి. 2022-23లో ఇవి 10.96 బి.డాలర్లుగా, 2023-24లో 15.57 బి.డాలర్లుగా ఉన్నాయి. భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు పెరిగిన దేశాల్లో అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్ ఉన్నాయి. అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2022-23లో 2.16 బి.డాలర్లు, 2023-24లో 5.57 బి.డాలర్లుగా ఉండగా.. 2024-25లో 10.6 బి.డాలర్లకు వృద్ధి చెందాయి. ప్రధానంగా ఐఫోన్ ఎగుమతులు గణనీయంగా పెరగడం ఇందుకు కారణం.

జపాన్‌కు స్మార్ట్‌ఫోన్ సరఫరాలు 2022-23లో 120 మి.డాలర్లుగా ఉండగా, 2024-25లో 520 మి.డాలర్లకు చేరాయి. ఇదే సమయంలో నెదర్లాండ్స్‌కు ఎగుమతులు 1.07 బి.డాలర్ల నుంచి 2.2 బి.డాలర్లకు, ఇటలీకి 720 మి.డాలర్ల నుంచి 1.26 బి.డాలర్లకు పెరిగాయి. చెక్ రిపబ్లిక్‌కు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 650 మి.డాలర్ల నుంచి 1.17 బి.డాలర్లకు చేరినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.

ప్రభుత్వం చేపట్టిన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకంతో స్మార్ట్‌ఫోన్ తయారీలోకి



పెట్టుబడులు తరలి వచ్చాయి. ఫలితంగా దేశీయంగా తయారీ/అసెంబ్లింగ్ పెరగడంతో పాటు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో మనదేశ స్థానం మరింత ఏకీకృతం కావడానికి దోహదపడింది.

2024-25లో కట్ అండ్ పాలిష్ట్ వజ్రాల ఎగుమతులు 13.29 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

## సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో మన దేశానికి నాలుగో స్థానం

దిల్లీ: సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో ప్రపంచంలోనే మనదేశం నాలుగో స్థానానికి చేరినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ తెలిపింది. 2024-25లో మనదేశం నుంచి 130 దేశాలకు సముద్ర ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. 2014-15లో మన ఉత్పత్తులు తరలి వెళ్లిన దేశాల సంఖ్య 105గా ఉంది. 2014-15లో 10.51 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులు ఎగుమతి కాగా.. 2024-25లో 16.85 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగాయి. అధునాతన ఆక్వా పద్ధతులు, శీతల గిడ్డంగులు - రవాణా మౌలిక సదుపాయాలు పెరగడం, సాగు-నిల్వలో అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించడం వంటివి ఇందుకు దోహదపడ్డాయి. 2014-15లో దేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బి.డాలర్లు కాగా, 2024-25లో 7.2 బి.డాలర్లకు వృద్ధి చెందాయి. ప్రపంచ సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 2014-15లో మన దేశం 8వ స్థానంలో ఉంది. ఈ సమయంలో భారత్ వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు (సీఏజీఆర్) 3.15 శాతంగా ఉంది. ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ఇది ఎక్కువ.

# సైన్యం చేతిలో డ్రోనాయుధాలు

భారతదేశ రక్షణ రంగంలో డ్రోన్లు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయి. సరిహద్దు నిఘా, యుద్ధ వ్యూహాలు, సరిహద్దులోని బలగాలకు సామగ్రి సరఫరా, ఉగ్రవాదుల గుర్తింపు కార్యకలాపాల్లో సైనిక సామర్థ్యాన్ని డ్రోన్లు గణనీయంగా పెంచుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), అధునాతన సెన్సార్లు, శక్తిమంతమైన కెమేరాలతో కూడిన డ్రోన్లు ఇప్పుడు భారత సైన్యానికి నమ్మకమైన తోడుగా నిలుస్తున్నాయి. ఇటీవలి భారత-పాక్ ఉద్రిక్తతల సమయంలో శత్రు దేశంలోని కొన్ని కీలక స్థావరాలను దెబ్బతీయడంలో ఆత్మాహుతి డ్రోన్లు కీలక భూమిక పోషించిన సంగతి చూశాం. గతంతో పోలిస్తే భారత డ్రోన్ పరిశ్రమ గణనీయమైన పురోగతి సాధించింది. ఇది మరింత ముందుకు వెళ్లేందుకు ఆంక్షలు, సాంకేతిక పరిమితులు, సైబర్ సెక్యూరిటీల్లాంటి సవాళ్లు ఉన్నాయి.



డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) మానవ రహిత విమానం రుస్తుం సిరీస్ డ్రోన్‌లను అభివృద్ధి చేస్తోంది. మధ్యస్థ ఎత్తులో ఎక్కువ సమయం ప్రయాణించేలా దీన్ని రూపొందించారు.

అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ సంస్థలూ అధునాతన డ్రోన్ల తయారీని చేపడుతున్నాయి. వీటిని సరిహద్దులో నిఘా, యుద్ధం, సామగ్రి చేరవేత తదితరాల కోసం రూపొందిస్తున్నారు.

ఆపరేషన్ సిందూర్‌లో ఇజ్రాయెల్ సాంకేతికత సహాయంతో బెంగళూరు అంకురం తయారు చేసిన స్కైస్ట్రైకర్ ఆత్మాహుతి డ్రోన్లను సైన్యం వినియోగించింది.

హైదరాబాద్‌కు చెందిన మారుత్ డ్రోన్స్‌లాంటివీ సైన్యానికి అవసరమైన సరకులు, ఔషధాల సరఫరాలో కీలకంగా పనిచేశాయి.

సాంకేతిక ఆవిష్కరణలూ ఈ రంగాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. స్వార్మ్ డ్రోన్ సాంకేతికతతో ఒకే సమయంలో అనేక డ్రోన్‌లను సమన్వయం చేసే సామర్థ్యం ఉంటుంది. ఇది రక్షణ వ్యూహాలను మార్చేస్తుంది. హెచ్‌సీఎల్ టెక్‌తో కలిసి ఐఐటీ గువాహటి ఇందుకోసం ఏఐ ఆధారిత అల్గారిథమ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇవి డ్రోన్ల స్వయంప్రతిపత్తిని మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా 5జీ కనెక్టివిటీ డ్రోన్లు.. చూస్తున్నదాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగలవు.

## ప్రోత్సాహకాలు ఇలా..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రోన్ రంగానికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. 2024లో ప్రవేశపెట్టిన డ్రోన్ శక్తి పథకం రక్షణ డ్రోన్ల అభివృద్ధికి నిధులను కేటాయించింది. అంకురాలకు రాయితీలు, పరిశోధనల కోసం గ్రాంట్లనూ అందిస్తోంది. బెంగళూరు, నోయిడాల్లో ఏర్పాటు చేసిన డ్రోన్ ఇన్నోవేషన్ హబ్‌లు, ఈ రంగంలోని డ్రోన్లకు, పరిశోధన సంస్థలకు సాంకేతిక మద్దతు అందిస్తున్నాయి.

## సవాళ్ల సుడిలో..

డ్రోన్ల రంగంలో వృద్ధి కనిపిస్తున్నప్పటికీ పలు సవాళ్లనూ ఎదుర్కొంటోంది.

డ్రోన్ల వినియోగం, పరీక్ష, ఎగుమతులకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) వీటి గగన వినియోగంపై విధించిన కఠిన నిబంధనలు.

అనుమతుల ప్రక్రియలతో అంకురాలకు ఆర్థిక భారం.

అధునాతన డ్రోన్లకు అవసరమైన కీలక విడి భాగాలు, సెన్సార్లు, లిథియం-అయాన్ బ్యాటరీలు, సెమీకండక్టర్ చిప్‌ల కోసం చైనా, అమెరికా, ఐరోపాలపై ఆధారపడాల్సి రావడం.

సైబర్ సెక్యూరిటీ ఈ రంగంలో మరో ముఖ్యమైన సమస్య. ఏఐ-ఆధారిత డ్రోన్లు హ్యాక్ చేయడం, రిమోట్ హైజాకింగ్ లేదా సిగ్నల్ జామ్‌లాంటి వాటికి గురయ్యే ప్రమాదం.

## అవకాశాలెన్నో...

భారత డ్రోన్ మార్కెట్ విలువ 2030 నాటికి 23 బిలియన్ డాలర్ల(సుమారు రూ.2లక్షల కోట్ల)కు చేరుకుంటుందని అంచనా. ఇందులో రక్షణ డ్రోన్లదే అధిక వాటా. వ్యవసాయం, లాజిస్టిక్స్, విపత్తు నిర్వహణ, మౌలిక వసతుల పర్యవేక్షణ విభాగాల్లోనూ డ్రోన్లకు గిరాకీ అధికంగా ఉంటోంది. ఈ గిరాకీని తీర్చేందుకు కేంద్రం డ్రోన్ల తయారీ కోసం ప్రత్యేక పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేయాలని ప్రణాళికలను చేస్తోంది. పలు అంతర్జాతీయ సంస్థలూ ఇక్కడి సంస్థలతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాయి. ఇవన్నీ భవిష్యత్తులో మన దేశాన్ని డ్రోన్ ఎగుమతి హబ్‌గా మార్చేందుకు దోహదం చేస్తాయని చెప్పొచ్చు. ఈ రంగంలో వేలాది కొత్త ఉద్యోగాలూ వస్తున్నాయి. ముఖ్యంగా ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, తయారీ రంగాల్లో నిపుణులకు గిరాకీ అధికంగా ఉంటోంది.

# అప్పర్ సర్క్యూట్ తాకిన జెన్ టెక్నాలజీస్ షేర్లు.. దివీస్ ల్యాబ్స్ షేర్లు 4% జంప్

రక్షణ రంగ ఉత్పత్తుల సంస్థ జెన్ టెక్నాలజీస్ షేర్లు నేడు ట్రేడింగ్ సెషన్‌లో రాణించాయి. ఎన్ఎస్ఈలో ఒక్కో షేరు 5 శాతం పెరిగి రూ.1,884.50 దగ్గర అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో మెరుగైన వృద్ధిని నమోదు చేసినట్లు కంపెనీ తాజా ఫలితాల్లో వెల్లడించింది. దీంతో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో షేర్లు అప్పర్ సర్క్యూట్ తాకాయి.

గత ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి మధ్య కాలంలో రూ.349.74 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో నమోదైన రూ.144.04 కోట్లతో పోలిస్తే ఏకంగా 129.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. నికర లాభం రూ.37.58 కోట్ల నుంచి రూ.113.74 కోట్లకు చేరింది. మొత్తం ఆర్థిక సంవత్సరం(2024-25)లో ఆదాయం రూ.1032.02 కోట్లు, నికర లాభం రూ.299.33 కోట్లుగా ఉన్నాయి.

## దివీస్ ల్యాబ్స్ షేర్లు 5% జంప్

ప్రముఖ ఔషధ కంపెనీ దివీస్ లెబొరేటరీస్ నాలుగో త్రైమాసిక ఫలితాల్లో




మెరుగైన వృద్ధిని నమోదు చేసింది. దీంతో సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో షేర్లు రాణిస్తున్నాయి. ఫలితాలకు తోడు బ్రోకరేజీ సంస్థలు మెరుగైన రేటింగ్‌ను అందిస్తుండటంతో షేర్లు కొనుగోలు చేసేందుకు మదుపర్లు ఆసక్తి చూపుతున్నారు. ఉదయం 11:30 గంటల సమయంలో ఎన్ఎస్ఈలో షేర్లు 5.72 శాతం లాభంతో రూ.6,635 వద్ద ట్రేడవుతోంది. గత వారంలో 6 శాతం రాణించిన షేర్లు నేడు ఏకంగా 5 శాతం మేర పుంజుకున్నాయి.

# విద్యుత్ ఆటోలకు మనదేశమే అతిపెద్ద విపణి

దిల్లీ: వరుసగా రెండో ఏడాదీ విద్యుత్ త్రిచక్ర వాహనాల (ఆటో)కు ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా మనదేశం నిలిచింది. 2024లో విద్యుత్ ఆటోల విక్రయాలు దాదాపు 20% పెరిగి 7 లక్షలకు చేరాయని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) గ్లోబల్ ఈవీ ఔట్‌లుక్-2025 నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయ విద్యుత్ త్రిచక్ర వాహన విపణిలో ఎక్కువ భాగం వృద్ధి, భారత్ నుంచే వస్తోందని తెలిపింది. గతేడాది అంతర్జాతీయంగా ఆటో మార్కెట్ 5% తగ్గినా, విద్యుత్ ఆటోల విక్రయాలు మాత్రం 10% పెరిగి 10 లక్షలకు చేరాయి. మొత్తం ఆటోల విక్రయాల్లో విద్యుత్ విభాగ వాటా దాదాపు 25 శాతానికి చేరింది. 2023లో ఇది అయిదింట ఒకవంతుగా ఉంది. మొత్తం త్రిచక్రవాహన విక్రయాల్లో చైనా, భారత్ వాటా 90 శాతం కంటే అధికంగా ఉంది.



# నన్ను మోసగాడు అన్నారు.. సూసైడ్ ఆలోచనలూ వచ్చాయ్: చాహల్



: కొరియాగ్రాఫర్, ఇన్‌ఫ్ల్యుయెన్సర్ ధనశ్రీ వర్మ, భారత సీనియర్ క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ విడిపోయిన సంగతి తెలిసిందే. 2020లో వివాహం చేసుకున్న వీరిద్దరూ తమ బంధానికి ఇటీవలే ముగింపు పలికారు. విడాకుల తర్వాత తాను చాలా విమర్శలు ఎదుర్కొన్నానని తాజాగా చాహల్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. కొందరు తనను 'మోసగాడు' అంటూ లేబుల్ వేశారని.. కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలూ వచ్చాయని తెలిపాడు.

"ధనశ్రీతో విడాకులు తీసుకున్నాక నన్ను చాలామంది మోసగాడిగా అభివర్ణించారు. అయితే, నేనెప్పుడూ ఎవరినీ మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని. నాలాంటి పర్సన్‌ను మీరు చూడరు. నా అనుకున్న వారి గురించి చాలా జాగ్రత్తగా ఉంటా. కొంతమందికి నా విషయంలో ఏం జరిగిందో కూడా తెలియదు. కానీ, నన్ను తప్పుబట్టడం చూశా. మేమిద్దరం మా కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. దీంతో రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వడం కష్టమైంది. మా ఇద్దరి మధ్య భావోద్వేగ సంబంధాలు తెగిపోయాయి. ఇలాంటప్పుడు రాజీ పడాల్సిన అవసరం ఉంది. కానీ, ఇద్దరి ఆశయాలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో లేకపోతే అది రిలేషన్‌షిప్‌పై ప్రభావం చూపుతుంది. కెరీర్ కీలక సమయంలో ఒక్కోసారి భాగస్వామికి సమయం కేటాయించడం కష్టం అవుతుంది. అలాంటప్పుడు మరొకరు అర్థం చేసుకోవాలి. ఇద్దరు వేర్వేరు లక్ష్యాలు కలిగిన వ్యక్తులు ఒకేచోట ఉన్నప్పుడు మద్దతు ఇచ్చుకోవడం కీలకం" అని చాహల్ వెల్లడించాడు.

చాలా విమర్శలు ఎదుర్కొన్నా..

"నేను విడాకులు తీసుకున్నాక.. చాలా విమర్శలు ఎదుర్కొన్నా. మోసగాడంటూ కామెంట్లు చేశారు. మహిళలను గౌరవించడం రాదంటూ ఆరోపించారు. కానీ, నాకూ ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితో కలిసి పెరిగా. మహిళలను ఎలా గౌరవించాలనేది నాకు తెలుసు. నా తల్లిదండ్రులు ఆ సంస్కారం నేర్పించారు. అలాగే చుట్టుపక్కల వారి నుంచీ చాలా విషయాలు నేర్చుకుంటూనే ఉంటా. అయితే, నా పేరును ఇతరులతో లింక్ చేసి చాలా కథనాలు రాశారు. కేవలం వారి వ్యూస్ కోసమే ఇదంతా చేశారు. నా వ్యక్తిగత జీవితం గురించి స్క్రూటినీ చేసినప్పుడు తీవ్ర ఆందోళన చెందా. రోజులో కేవలం 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. ఇలా దాదాపు 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. ఏ విషయం పైనా ఏకాగ్రత పెట్టలేకపోయా. ఐదు నెలలపాటు తీవ్ర ఒత్తిడికి గురయ్యా. నా స్నేహితుడితో కొన్నిసార్లు ఆత్మహత్య ఆలోచనలూ షేర్ చేసుకున్నా. చాలా భయమేసింది" అని చాహల్ వ్యాఖ్యానించాడు.

స్నేహితులు, మహ్‌వషా సపోర్ట్‌తో..

"నా వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదొడుకుల గురించి ఎక్కువగా స్నేహితులతోనే చర్చించేవాడిని. కుటుంబసభ్యుల్లో అనవసరమైన టెన్షన్‌ను తీసుకురావడం నాకిష్టం ఉండదు. ప్రాతిక్ పవార్, ఆర్‌జే మహ్‌వషాతోపాటు ఇతర స్నేహితులతో పంచుకొనేవాడిని. వారివల్లే మళ్లీ మామూలు మనిషిగా తయారయ్యా. ఇప్పుడూ వారంతా నాతోనే ఉన్నారు" అని భారత క్రికెటర్ వెల్లడించాడు.



# కరుణ్ నుంచి 'క్రీడాస్ఫూర్తి' నేర్చుకోండి.. ఇంగ్లాండ్‌కు ఫ్యాన్స్ కౌంటర్

ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ స్పోర్టివ్ స్పిరిట్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బెటర్. ఏకంగా ఆ జట్టు సారథి బెన్‌స్టోక్స్ మాంచెస్టర్‌లో 'డ్రా'మాలు ఆడిన సంగతి తెలిసిందే. అంతకుముందు లార్డ్స్‌లోనూ భారత ప్లేయర్లపై పదేపదే స్లెడ్జింగ్‌కు పాల్పడ్డాడు. ఈక్రమంలో ఇంగ్లాండ్ జట్టే తలదించుకొనేలా టీమ్‌ఇండియా ఆటగాడు కరుణ్ నాయర్ వ్యవహరించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. క్రీడాస్ఫూర్తి అంటే ఇదీ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఇకనైనా కరుణ్‌ను చూసి నేర్చుకోండంటూ ఇంగ్లాండ్‌కు హితవు పలికారు. అసలేం జరిగిందంటే?

లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లాండ్ - భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడిన భారత్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. తొలిరోజు ఆట ముగిసే సమయానికి టీమ్‌ఇండియా 204/6 స్కోరుతో ఉంది. క్రీజ్‌లో కరుణ్ నాయర్ (52*), వాషింగ్టన్ సుందర్ (19*) ఉన్నారు. వీరిద్దరూ అప్పటికే హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నిర్మించారు. ఈ క్రమంలో ఓవర్టన్ వేసిన బంతిని కరుణ్ ఆడాడు. అది బౌండరీ లైన్ వద్దకు వెళ్తుండగా.. క్రిస్ వోక్స్ బంతిని ఆపాడు. ఈక్రమంలో అతడి భుజానికి బలమైన గాయమైంది. తీవ్ర నొప్పితో వెంటనే వైద్యసిబ్బందిని పిలిచాడు. అప్పటికే భారత బ్యాటర్లు మూడు పరుగులు పూర్తి చేసేశారు. నాలుగో పరుగు తీసే అవకాశం ఉన్నా సరే.. కరుణ్‌నాయర్ వద్దని సుందర్‌ను ఆపాడు. వోక్స్ గాయపడి ఇబ్బందిపడే క్రమంలో పరుగు తీసుకోవడం సరికాదనే ఉద్దేశంతో కరుణ్ ఇలా వ్యవహరించాడు. ఇదే భారత అభిమానులకు నచ్చింది. వెంటనే ఇంగ్లాండ్ ఆటగాళ్లను ఉద్దేశించి 'కరుణ్ నుంచి క్రీడాస్ఫూర్తి నేర్చుకోండి' అంటూ కామెంట్లు చేశారు.

వోక్స్ కొనసాగడం కష్టమే..

ఇప్పటికే ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్ స్టోక్స్ దూరమైన సంగతి తెలిసిందే. ఆర్చర్ కూడా బెంచ్‌కే పరిమితమైన క్రమంలో క్రిస్ వోక్స్ కీలక పాత్ర పోషిస్తాడని అనుకున్నారు. అందుకు తగినట్టుగానే కేఎల్ రాహుల్‌ను ఔట్ చేసి కీలక వికెట్ అందించాడు. అయితే, ఇప్పుడు గాయపడటంతో ఇంగ్లాండ్‌కు పెద్ద షాకే. అతడు ఈ టెస్టులో కొనసాగడం కష్టమేనన్న సంకేతాలు అక్కడి నుంచి వస్తున్నాయి. గస్ అట్కిన్సన్ కూడా దీనిపై స్పష్టత ఇవ్వలేదు. మళ్లీ మైదానంలోకి వస్తే ఆ విషయం పెద్ద ఆశ్చర్యమే అవుతుందని వ్యాఖ్యానించాడు.

# బాత్రూమ్‌లో విరాట్ ఏడవడం చూశా: యుజ్వేంద్ర చాహల్



: జట్టు విజయం కోసం చివరి వరకూ పోరాడటం అతడి నైజం. కానీ, కీలక సమయంలో తన టీమ్ ఓడిపోతే తట్టుకోలేడు. అతడి నాయకత్వంలో ఒక్క ఐసీసీ ట్రోఫీని భారత్‌కు అందించలేకపోయినా సరే అద్భుత సారథుల్లో ముందువరుసలో ఉంటాడు. అతడే విరాట్ కోహ్లీ. 2019 వన్డే ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియాకు నాయకత్వం వహించిన సంగతి తెలిసిందే. సెమీస్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓడిపోయింది. ఎంఎస్ ధోనీ, రవీంద్ర జడేజా పోరాడినా టీమ్‌ఇండియాకు ఓటమి తప్పలేదు. ఆ పరాభవాన్ని తట్టుకోలేక భారత అభిమాని మాత్రమే కాకుండా జట్టులోని ప్రతి ఒక్కరూ బాధపడ్డారు. విరాట్ అయితే బాత్రూమ్‌లోకి వెళ్లి మరీ ఏడ్చినట్లు సీనియర్ క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టాడు.


గత ఐపీఎల్ టైటిల్‌ను బెంగళూరు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అప్పుడూ కోహ్లీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. దానిని గుర్తు చేసుకుంటూ.. "2019 వరల్డ్ కప్ సమయంలోనూ కోహ్లీ ఏడవడం చూశా. అతడు మాత్రమే కాదు జట్టులోని ప్రతి ఒక్కరిదే అదే పరిస్థితి. నేనే చివరిగా క్రీజ్‌లో నుంచి వచ్చా. కోహ్లీను దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతడి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ధోనీకిదే చివరి మ్యాచ్. మరో 15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది" అని చాహల్ వెల్లడించాడు. ఆ మ్యాచ్‌లో అతడు 10 ఓవర్లలో 63 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీశాడు.

# ఆటపైనే దృష్టి పెట్టా



నాగ్‌పుర్: హంపితో మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్లో తాను ఎలాంటి ఒత్తిడికి గురికాలేదని దివ్య దేశ్‌ముఖ్ చెప్పింది. తాను కోల్పోయేదేమీ లేకపోవడమే అందుకు కారణమని తెలిపింది. "ఫైనల్ సందర్భంగా నాకెప్పుడూ ప్రమాదంలో ఉన్నట్లు అనిపించలేదు. హంపి చేసిన ఆఖరి తప్పిదం నాకు విజయాన్నిచ్చింది'' అని దివ్య వ్యాఖ్యానించింది. ఫైనల్లో ఎప్పుడైనా ఒత్తిడికి గురయ్యారా అన్న ప్రశ్నకు ఆమె ఇలా స్పందించింది. 19 ఏళ్ల దివ్య ఫైనల్లో టైబ్రేక్‌లో హంపిపై గెలిచిన సంగతి తెలిసిందే. ఆమె బుధవారం బాటుమి (జార్జియా) నుంచి భారత్ చేరుకుంది. "ఫలితం నా చేతుల్లో లేదు కాబట్టి నా ఆటపైనే దృష్టిపెట్టడానికి ప్రయత్నించా. దేని గురించీ ఆలోచించలేదు'' అని దివ్య చెప్పింది. "నా ఈ విజయం తర్వాత అమ్మాయిలు పెద్ద ఎత్తున చెస్‌లోకి వస్తారని ఆశిస్తున్నా. యువ తరానికి నా వద్ద ఎలాంటి సందేశం లేదు. తల్లిదండ్రులకు మాత్రం.. వైఫల్యాల్లో పిల్లలకు మనస్ఫూర్తిగా మద్దతివ్వమని చెబుతా. విజయాల్లో మద్దతు పెద్దగా అవసరం లేదు'' అని ఆమె పేర్కొంది. తన విజయానికి తన తల్లిదండ్రులే కారణమని దివ్య తెలిపింది. తన తొలి కోచ్ రాహుల్ జోషి తాను గ్రాండ్‌మాస్టర్ కావాలని కోరుకున్నారని చెప్పింది.

# భారత్ పర్యటనకు మెస్సీ.. ఆ దిగ్గజాలతో క్రికెట్ మ్యాచ్?



అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనిల్ మెసీ భారత్ పర్యటనకు రానున్నాడు. టీమ్‌ఇండియా మాజీ, ప్రస్తుత స్టార్ క్రికెటర్లతో కలిసి క్రికెట్ మ్యాచ్ ఆడనున్నాడా? తాజాగా వస్తున్న వార్తలు నిజమేనంటున్నాయి. మెస్సీ షెడ్యూల్ ఖరారైనట్లు కథనాలు వస్తున్నాయి. డిసెంబర్ 13 నుంచి 15 వరకూ మెస్సీ భారత్‌లో పర్యటిస్తాడు. ముంబయి, దిల్లీ, కోల్‌కతాలో అభిమానులను కలుస్తాడని సమాచారం. ప్రమోషనల్ టూర్‌లో భాగంగా మెస్సీ రానున్నాడు. గత 14 ఏళ్లలో మెస్సీ భారత్‌కు రావడం ఇది రెండోసారి అవుతుంది. చివరిసారిగా 2011లో అర్జెంటీనా ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌ను నెగ్గాక కోల్‌కతా వేదికగా జరిగిన ఓ ఈవెంట్‌లో మెస్సీ పాల్గొన్నాడు.

"డిసెంబర్ 14న మెస్సీ ముంబయికి రానున్నాడు. వాంఖడే స్టేడియంలో దిగ్గజ క్రికెటర్లతో మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. ఆ రోజు గ్రౌండ్‌ను బ్లాక్ చేయాలని ఇప్పటికే ఎంసీఏను ఓ ఏజెన్సీ కోరింది. ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమోదించింది. సచిన్, ధోనీ, రోహిత్, విరాట్.. ఇలా మాజీ, ప్రస్తుత క్రికెటర్లతో మెస్సీ మ్యాచ్ నిర్వహించేందుకు ఆర్గనైజర్లు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఒక్కసారి షెడ్యూల్ ఫైనల్ అయ్యాక ప్రకటన చేసే అవకాశం ఉంది" అని ముంబయి క్రికెట్ అసోసియేషన్ వర్గాలు తెలిపాయి. కోల్‌కతాలో చిన్నారుల కోసం ఫుట్‌బాల్ వర్క్‌షాప్‌ను ఏర్పాటుచేయనున్నాడు. ఈడెన్ గార్డెన్స్‌లో అతడి గౌరవార్థం '%+టూూ జఖూ%' మ్యాచ్ నిర్వహిస్తారని సమాచారం.

ఇక కేరళ పర్యటన కష్టమే..

అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు వచ్చే అక్టోబర్ లేదా నవంబర్‌లో కేరళకు వస్తుందని ఆ రాష్ట్ర మంత్రి అబ్దుల్‌రహిమాన్ జూన్ 6న వెల్లడించారు. గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మద్దతుగా నిలిచింది. కానీ, ఇప్పుడు మెస్సీ డిసెంబర్‌లో భారత్‌కు వస్తాడని షెడ్యూల్ ఖరారయ్యే తుదిదశలో ఉన్నందున.. అంతకుముందు వచ్చే అవకాశం కష్టమే.

# అక్కడ కుల్‌దీప్‌ను ఆడించాల్సింది

కోల్‌కతా: ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు (లార్డ్స్), నాలుగు (మాంచెస్టర్) టెస్టుల్లో ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించాల్సిందని భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. ఆఖరి రెండ్రోజుల ఆటలో నాణ్యమైన స్పిన్నర్ ఉంటే ఉపయోగపడేవాడని గంగూలీ అన్నాడు. "మాంచెస్టర్‌లో కుల్‌దీప్ ఆడితే బాగుండేది. లార్డ్స్‌తో పాటు బర్మింగ్‌హామ్ (రెండో టెస్టు)లో కూడిన అతను ఆడాల్సింది. నాణ్యమైన స్పిన్ లేకుండా టెస్టు మ్యాచ్‌లో నాలుగు, అయిదు రోజుల ఆటలో జట్టును ఆలౌట్ చేయడం కష్టమవుతుంది. మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్ పరిస్థితి చూశాం. కఠినమైన, కాస్త బంతి తిరిగే పిచ్‌పై భారత బ్యాటర్లు బ్యాటింగ్ కొనసాగించారు. నాణ్యమైన స్పిన్నర్ లేకపోవడంతో ఇంగ్లాండ్ 20 వికెట్లు పడగొట్టలేకపోయింది. గిల్ అత్యుత్తమంగా ఆడుతున్నాడు. బాధ్యత అప్పగిస్తే ఫలితాలు అందిస్తారనడానికి గిల్ నిదర్శనం.




# ఆగస్టు నెల.. ఆ రెండు స్పెషల్.. థియేటర్‌లో సినిమాల సందడే సందడి

ఆగస్టు వచ్చేసింది. వినోదాల విందు తెచ్చింది. ఈ నెలలో వీకెండ్‌లకు తోడుగా పండగలు బాక్సాఫీస్‌కు మరింత శోభ తీసుకురానున్నాయి. ప్రేక్షకులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ఆసక్తికర చిత్రాలు రాబోతున్నాయి. మరి అవి ఏంటి? ఎప్పుడు వస్తున్నాయి.

మొదటివారం వైవిధ్యం..

జులై 31న విడుదలైన 'కింగ్డమ్' ప్రస్తుతం థియేటర్‌లో సందడి చేస్తోంది. విజయ్ దేవరకొండ నటన, గౌతమ్ టేకింగ్‌కు మంచి మార్కులు పడ్డాయి. ఆగస్టు 1వ తేదీన 'సార్.. మేడమ్'గా అలరించేందుకు సిద్ధమవుతున్నారు విజయ్ సేతుపతి. నిత్యామేనన్‌తో కలిసి ఆయన నటించిన ఫ్యామిలీ డ్రామా ఇది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీంతో పాటు.. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ప్రధాన పాత్రధారులుగా తోట శ్రీకాంత్ కుమార్ రూపొందించిన 'థాంక్యూ డియర్' కూడా ఆగస్టు 1న థియేటర్‌లలో సందడి చేస్తోంది.




నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్' శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఆగస్టు 8న ఈ మూవీ విడుదల కానుంది. ఇక హిందీ నుంచి ఉమేశ్ శుక్లా దర్శకత్వంలో రూపొందిన 'హీర్ ఎక్స్ ప్రెస్', సునీల్ దర్శన్ తెరకెక్కించిన 'అందాజ్2' కూడా ఆగస్టు 8నే విడుదల కానున్నాయి. ఇక ఆగస్టు 9 అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఆల్‌టైమ్ ఎంటర్‌టైనింగ్ మూవీ 'అతడు' 4కెలో రీ-రిలీజ్‌కానుంది.

దృష్టంతా ఈ రెండు చిత్రాలపైనే..

ఈ ఏడాది ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో రెండు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అగ్ర తారలతో ప్రేక్షకుల్ని ప్రత్యేకంగా ఆకర్షిస్తున్న చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకొస్తున్న చిత్రమిది.

లోతైన భావాలతో, ఆకట్టుకునే కథనంతో ఈ చిత్రం రూపొందించినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ఆగస్టు 22న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎఎ ఇక ప్రేమ, భావోద్వేగాలు మనసుల్ని హత్తుకునే కథతో అలరిస్తామంటున్నారు నరేశ్ అగస్త్య. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'మేఘాలు చెప్పిన ప్రేమకథ'. రబియా ఖాతూన్ కథానాయిక. రాధిక శరత్‌కుమార్ ముఖ్యభూమిక పోషించారు. విపిన్ దర్శకుడు. ఆగస్టు 22న ఈ మూవీ విడుదల కానుంది.

రవితేజ వస్తారా?

రవితేజ అరుదైన మైలురాయికి చేరుకున్నారు. ఆయన నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర' (%వీఖం౦ జీఖ్ష్టుతీఖ%). భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాని సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయిక. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. వినాయకచవితి కానుకగా ఆగస్టు 27న ఈ మూవీ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందుకు తగినట్లుగా చిత్ర బృందం కష్టపడుతోంది. విడుదల తేదీపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాలి. మరో కథానాయకుడు నారా రోహిత్ తన కొత్త చిత్రం విడుదల తేదీని ఖరారు చేసుకున్నారు. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రం 'సుందరకాండ'. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్ కథానాయికలు. వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27న ఈ మూవీ విడుదల కానుంది.




అలాగే టీజై అరుణాచలం, జననీ కునశీలన్ జంటగా నవీన్ డి గోపాల్ తెరకెక్కించిన చిత్రం 'ఉసురే' కూడా ఈ రోజే విడుదలైంది. ఇక హిందీ నుంచి 'ధడక్ 2' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సిద్ధాంత్ చతుర్వేది త్రిప్తి దిమ్రీ కీలక పాత్రల్లో నటించిన రొమాంటిక్ డ్రామా. షాజియా ఇక్బాల్ దర్శకత్వం వహించారు. ప్రేక్షకులకు యాక్షన్‌తో పాటు వినోదాన్ని పంచుతానని అంటున్నారు అజయ్ దేవ్‌గణ్. ఆయన కథానాయకుడిగా నటించిన 'సన్నాఫ్ సర్దార్2' ఈ శుక్రవారం విడుదలైంది. మృణాళ్ ఠాకూర్ కథానాయిక. విజయ్ కుమార్ అరోరా ఈ చిత్రాన్ని రూపొందించారు.

రెండో వారం చిన్న చిత్రాల హవా..

ఇక ఆగస్టు రెండో వారంలో చిన్న చిత్రాల సందడి చేయనున్నాయి. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో

ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఆ అంచనాల్ని రెట్టింపు చేశాయి.

ఆగస్టు 14నే ప్రేక్షకుల ముందుకు రానున్న మరో భారీ బడ్జెట్ చిత్రం 'వార్2'. హృతిక్‌రోషన్.. ఎన్టీఆర్ కథానాయకులుగా నటించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ప్రఖ్యాత యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ తన స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తున్న చిత్రమిది. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

వినోదం.. సందేశాత్మకం..

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో ఓ చిత్రం 'పరదా'. దర్శన రాజేంద్రన్, సంగీత కీలక పాత్రలు పోషిస్తున్నారు.

వినోదాన్ని పంచడమే కాకుండా...

నెలాఖరులో జాన్వీ, కీర్తి సందడి

బాలీవుడ్ అందాలతార జాన్వీకపూర్ ( , నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న చిత్రం 'పరమ్ సుందరి' . ఈ సినిమాని ఉత్తరాదికి చెందిన అబ్బాయి, దక్షిణాది అమ్మాయికి మధ్య చిగురించే ప్రేమకథా నేపథ్యంతో తుషార్ జలోటా తెరకెక్కించారు. ఆగస్టు 29న ఈ మూవీ విడుదల కానుంది. తమిళ దర్శకుడు కె.చంద్రు దర్శకత్వంలో కీర్తిసురేశ్ నటిస్తున్న చిత్రం 'రివాల్వర్ రీటా' కూడా ఆగస్టు 29న విడుదల కానుంది. (%=వజశీశ్రీజవతీ =వమ్ము%). కామెడీ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ థ్రిల్లర్ దీన్ని రూపొందిస్తున్నారు. రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

# అందుకే హిందీ సినిమాలకు రిజెక్ట్ అయ్యానేమో: సుమంత్

'అనగనగా'తో ఇటీవల మంచి విజయం అందుకున్నారు నటుడు సుమంత్ ఆ మూవీ డైరెక్టర్ సన్నీ సంజయ్‌తో కలిసి ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్నారాయన. అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానమివ్వడంతోపాటు పలువురు సినీ ప్రముఖులపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆ సంగతులివీ..



'సినీ నేపథ్యం ఉన్న వారిని ఆడిషన్ చేస్తారా?' అని ఓ అభిమాని అడగ్గా సుమంత్ స్పందించారు. "ఫిల్మ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారికి ఇండస్ట్రీలోకి ప్రవేశించడం తేలికేగానీ అది కొంత వరకే హెల్ప్ అవుతుంది. ఓ స్థాయి దాటాక ఎవరైనా ఆడిషన్ ఇవ్వాల్సిందే. కొన్నాళ్ల క్రితం నేను నాలుగైదు హిందీ ప్రాజెక్టులకు ఆడిషన్స్ ఇచ్చా. రిజెక్ట్ అయ్యా. హిందీ భాషపై పట్టులేకపోవడం వల్లే తిరస్కరించి ఉంటారని అనుకుంటున్నా" అని వివరించారు. తనకు సినిమాలే ప్రపంచమని, ఒకవేళ నటుడు కాకపోయి ఉంటే ఆ రంగానికి సంబంధించి ఏదో పని చేసేవాడినని మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు. టాలీవుడ్ ప్రముఖుల గురించి ఏమన్నారంటే?

బాలకృష్ణ: 'అఖండ 2' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

మహేశ్‌బాబు: కొన్ని రోజుల క్రితమే మహేశ్‌ని కలిశా. 'ఎస్ఎస్ఎంబీ 29' మూవీ కోసం వెయిటింగ్

నాగార్జున: ఆయన 100వ సినిమా కోసం ఎదురుచూస్తున్నా

వెంకటేశ్: నా రోల్‌మోడల్

ఎన్టీఆర్: 'దేవర' చూశాక ఫోన్ చేసి మాట్లాడా

రానా: స్వీట్ పర్సన్. తరచూ మాట్లాడుకుంటుంటాం

విజయ్ దేవరకొండ: 'అర్జున్ రెడ్డి' విషయంలో ఈర్ష్యగా ఉంటుంది (నవ్వుతూ). నా ఫేవరెట్ చిత్రాల్లో అదొకటి

దుల్కర్ సల్మాన్: మంచి మనిషి. మా ఇద్దరికీ కార్లంటే ఇష్టం

రాజమౌళి: హాలీవుడ్‌ని మించి సినిమాలు చేయగలరు

పూరి జగన్నాథ్: ఆయన పాడ్‌కాస్ట్ చాలా ఇష్టం.

# ఆ పాటకు ఓకే చెప్పడం కష్టమైన నిర్ణయం: ప్రియాంక చోప్రా



సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'రామ్-లీలా' అప్పట్లో ట్రెండ్ సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో 'రామ్ చాహే లీలా' అనే ప్రత్యేక పాటలో బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా ఆడి పాడారు. వైట్ డ్రెస్‌లో తన డ్యాన్స్‌తో యూత్‌లో జోష్ నింపారు. తాజాగా ఈ పాట జ్ఞాపకాలను ఆమె గుర్తుచేసుకున్నారు. దీన్ని ఓకే చెప్పడం ఆమె తీసుకున్న కఠినమైన నిర్ణయమని అన్నారు.

"సంజయ్ (ఈ పాట కోసం నన్ను సంప్రదించినప్పుడు నేను చేయగలనా అనుకున్నాను. కష్టంగానే ఓకే చెప్పా. కానీ, దర్శకుడు నాకు ధైర్యాన్నిచ్చారు. హావభావాల దగ్గర నుంచి డ్యాన్స్ మూమెంట్స్ వరకూ ఆయన సలహాలిచ్చారు. పాటలోని ప్రతి పదం అర్థాన్ని వివరించారు. కొరియోగ్రాఫర్ అద్భుతంగా కంపోజ్ చేశారు. భోజన విరామ సమయంలోనూ నాకు డ్యాన్స్ మూమెంట్స్ గురించే వివరించేవారు. ఈ జ్ఞాపకాలన్నీ ఎప్పటికీ గుర్తుంటాయి" అని ప్రియాంక ) రాసుకొచ్చారు.

రొమాంటిక్ డ్రామాగా వచ్చిన రామ్-లీలాలో రణ్‌వీర్ - దీపికా ప్రధాన పాత్రల్లో నటించారు. 2013లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా అప్పట్లోనే రూ.200 కోట్లకు పైగా వసూలు చేసింది. గ్యాంగ్‌స్టర్ కుటుంబాలకు చెందిన ఇద్దరు ప్రేమికుల చుట్టూ దీని కథ తిరుగుతుంది. ఇక ఈ సినిమాకు సంజయ్‌లీలా భన్సాలీనే స్వరాలు అందించడం విశేషం.

# 'రామాయణ' కోసం రణ్‌బీర్ ఆ బయోపిక్ వదులుకున్నారు: అనురాగ్ బసు

రణ్‌బీర్ కపూర్ ( ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా కోసం కిశోర్ కుమార్ బయోపిక్‌ను రణ్‌బీర్ వదులుకున్నారని బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ బసు తెలిపారు. మంచి నిర్ణయమే తీసుకున్నారని ప్రశంసించారు. దివంగత గాయకుడు, నటుడు కిశోర్ కుమార్ బయోపిక్ గురించి కూడా అనురాగ్ బసు మాట్లాడారు. "నేను రణ్‌బీర్‌తో మరో సినిమా చేయాలని ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. కానీ, మా ప్రయత్నాలు ఫలించడం లేదు. రణ్‌బీర్ తన జీవితంలో ఏ విషయంలోనైనా నిజాయతీగా నిర్ణయాలు తీసుకుంటాడు. రామాయణ (ఆఫర్ వచ్చినప్పుడే కిశోర్ కుమార్ బయోపిక్‌లోనూ అవకాశం వచ్చింది. ఈ రెండింటిలో ఏదోఒకటి ఎంపిక చేసుకోవడం చాలా కష్టం. రెండూ గొప్ప చిత్రాలే. ఫైనల్‌గా రణ్‌బీర్ రామాయణను ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కోసం ఆ బయోపిక్‌ను వదులుకున్నారు'' అని తెలిపారు. అనురాగ్ బసు కాంబినేషన్‌లో రణ్‌బీర్ హీరోగా 'బర్ఫీ', 'జగ్గా జాసూస్' రెండు సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. ఇక కిశోర్‌కుమార్ బయోపిక్‌లో ఆమిర్ ఖాన్ నటించనున్నట్లు వస్తోన్న వార్తలపై అనురాగ్ బసు స్పందించారు. దాని గురించి ఇప్పుడే చెప్పలేనన్నారు. అన్నీ ఓకే అయ్యాక అగ్రిమెంట్ మీద సంతకం చేసిన తర్వాతనే అధికారికంగా వెల్లడిస్తానన్నారు.




# మధ్య తరగతి, పేద ప్రజలకు గుదిబండగా ధరలు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 01 ( భారత శక్తి ) : గత రెండు మూడేళ్ళుగా పేద, మధ్య తరగతి వర్గాలను ఎవర్ని కదిలించినా, పది మాటల్లో కనీసం రెండు మూడైనా పెరిగిన ధరల గురించే ఉంటున్నాయి. పెట్రోల్, వంట నూనె, కరెంట్ బిల్, పాల ప్యాకెట్.. వస్తువు ఏదైనా పెరుగుదల అనే పాయింట్ మాత్రం కామన్ గా ఉంటోంది..

ఒక కేస్ స్టడీగా హైదరాబాద్ నగరంలోని మధ్యతరగతి మహిళతో మాట్లాడితే.. ఆమె ఒక ప్రైవేటు స్కూల్లో తెలుగు టీచర్ గా పనిచేస్తున్నారు. ఆమె భర్త కూడా ప్రైవేటు ఉద్యోగి. ఇద్దరు పిల్లలు డిగ్రీ చదువుతున్నారు. మీడియా వారు ఆమెతో మాట్లాడినప్పుడు ఆవిడ చెప్పిన ధరల్లో మీకు అనుభవంలోకి వచ్చిన ధరల్లో కాస్త వ్యత్యాసం ఉండవచ్చు. స్థలం,





తినడమూ, ఖర్చు పెట్టడమూ ఎవరమూ మానుకోలేము.. మరి ఈ అంశంపై ఇప్పుడు ఇంత చర్చ ఎందుకు జరుగుతోంది? ఒకసారి చూద్దాం..

ద్రవ్యోల్బణం లాంటి పెద్ద పెద్ద మాటలు వాడకుండా, ఒక సామాన్య మధ్యతరగతి ఇల్లాలి దగ్గర కూర్చుని ధరల పెరుగుదల ఆమెను ఎలా ప్రభావితం చేసిందో తెలుసుకునే ప్రయత్నం చేశామనుకోండి.. ఆమె చెప్పే మాటలు కన్నీళ్లు తెప్పిస్తాయి.. రాజకీయ నాయకులు తరచూ మాట్లాడే మాటలు, చేసే ధర్నాలు, గ్యాస్ సిలిండర్లు నెత్తిన పెట్టుకుని, ఎడ్ల బండిపై వెళు తూ చేసే ప్రదర్శనలన్నీ ఒకవైపు.. ఆర్టీసీ బస్సులో కూర్చునో, బైక్ పై వెళ్తూనో, షేర్ ఆటోలో నుంచి తొంగి చూసి ఆ ఆందోళనకు కారణం తెలుసుకుని నిట్టూర్చే మధ్య తరగతి, పేదలు మ-రోవైపు ఊగిసలాడుతున్నారు..

అసలు ఈ ధరల పెరుగుదల అనే అంశం

కాలంతో పాటూ బ్రాండ్స్ కూడా ఆ వ్యత్యాసానికి కాంణం కావచ్చు అన్నది తెలిసిపోతుంది..

ఇక కరోనా మహమ్మారి తాండవం చేసిన సమయం చాలా కష్టంగా గడిచింది. ఎందుకంటే ఒక ప్రైవేటు స్కూల్ టీచర్ కావడంతో ఏడాదిన్నర పాటూ అసలు ఆమెకు జీతమే లేదు. ఆ తరువాత ఆన్లైన్ క్లాసులు మొదలయ్యాక సగం జీతమే వస్తూ ఉండేది.. ఇప్పుడు కాస్త ఫర్వాలేదనిపించే పరిస్థితి ఉంది. ప్రతీ నెలా పూర్తి జీతం కాకపోయినా, గతం అంత దుర్భరంగా లేదు ప్రస్తుత పరిస్థితి. తన భర్తకు కరోనా సమయంలో సగం జీతం వచ్చింది అని తెలిసింది.. .

ధరల గురించి కదిలించినప్పుడు సుదీర్ఘంగా ఒక మహిళ చెప్పిన విషయాలు ఆశ్చర్యాన్ని కలుగజేస్తాయి.. ధరల పెరుగుదల అనగానే అందరి నుంచి వచ్చే మొదటి మాట నూనె ప్యాకెట్. అవును ఇప్పుడు ఈ విషయం భారతదేశాన్ని కుదిపేస్తోంది.. మధ్య తరగతిని



సామాన్య కుటుంబాన్ని ఎంతలా ప్రభావితం చేస్తుందో ఒకసారి చూస్తే.. ఈ విషయం కోసం

బాణీలో వేయించుకుని తింటోంది వంట నూనే. ‘‘ధరలు అంటే ఫస్ట్ చెప్పాల్సింది ఆయిల్. ఆయిల్

రేట్

2019 ప్రాంతంలో సుమారుగా 90 రూపాయలు ఉండేది. తరువాత 120 అయింది. ఇప్పుడు రూ. 220 వరకూ పెరిగింది. అది మామూలు పెరుగుదల కాదు. అసలు వంట నూనె ఇంత భారీగా పెరగడం మాటలు కాదు. ఎంత పెరిగినా ఆయిల్ వాడడం తప్పదు కదా.. కానీ అత్యంత దుర్భరమైన విషయం ఏమిటంటే చెంచాలో సగం నూనె వాడుతున్న వాళ్ళు కూడా ఈ సమాజంలో ఉన్నారు.. ఇక తక్కువ ధరకు వస్తుందని చవక రకం నూనెలు వాడడం మొదలుపెట్టిన వారు కూడా ఎంతోమంది ఉన్నారు.. దారుణం ఏమిటంటే వంట నూనె ధరలు డబుల్ కంటే ఎక్కువ పెరగడంతో ఒక

ఇలా

కేవలం వంట నూనే కాదు, ఇంధన నూనెలు.. అంటే పెట్రోల్ కూడా పేద, మధ్య తరగతి కొంప ముంచాయి. చాలా కాలం నగరంలో ఒక చోట నుంచి మరొక చోటికి వెళ్ళడానికి బస్ టికెట్ 10 నుంచి 11 రూపాయల ఉండేది. ఇప్పుడు 30 రూపాయలు దాటింది. షేర్ ఆటోల సంగతి చెప్పక్కర్లేదు. పెట్రోల్ రేటు గురించి రోజూ మనం వార్తల్లో చూస్తూనే ఉన్నాం..

‘‘మూడేళ్ల క్రితం 75-80 రూపాయలు ధర ఉన్న పెట్రోలు. ఇప్పుడు రూ. 110 అయింది. వాస్తవానికి 120 అయితే, మొన్నామధ్య పెంచి మళ్లీ 10 రూపాయలు తగ్గించారు.. ఈ లెక్కన ఏకంగా మూడేళ్లలో 30 రూపాయల పైన



సామాన్యురాలైన గృహిణి కిరాణా షాపు బడ్జట్ తలకిందులై పోతోంది..

ధరలు పెరిగినా, నూనె బ్రాండ్ మార్చే సాహసం చాలా మంది చేయలేరు.. ఎందుకంటే నూనె గుండె జబ్బులకు డైరెక్ట్ లింకు అని మధ్య తరగతి వారికి తెలిసినంతగా ఎవరికీ తెలియదు.. కానీ పేదల పరిస్థితి అలా కాదు. చాలా పేద కుటుంబాలు నూనె ప్యాకెట్లు కొనే సాహసం చేయలేరు.. చిన్న కిరాణా షాపుల్లో వంద గ్రాములు, 50 మిల్లీ లీటర్లు ఇలా కొంటూ ఉంటారు. వారు షాపులకు వెళ్లి 10 రూపాయలు, 20 రూపాయలు, 50 రూపాయలు ఇలా నూనె అడిగితే, షాపు యజమానులు చిన్న చిన్న పాలిథిన్ కవర్లలో వంట నూనె అమ్ముతారు. ఇలాంటి కుటుంబాలపై నూనె ధరల పెరుగుదల ప్రభావం ప్రస్తుతం ఇంకా ఇంకా పెరిగిపోతోంది..

పెట్రోల్ పెరిగింది. ఒక కుటుంబాన్ని ఒక్క బండి వుంటుండేది.. కానీ పిల్లలు పెరిగి పెద్ద అయిన తరువాత వాళ్ళు కూడా బైక్స్ నడుపుతారు.. దీంతో బడ్జెట్ ఎంత పెరిగిపోతుందో అర్థం చేసుకోవచ్చు.. ఒకప్పుడు 2 వేల నుంచి రెండున్నర వేలలో పెట్రోల్ ఖర్చు అయిపోయేది. కానీ ఇప్పుడు సుమారు ఆరు వేల పైచిలుకుగా ఉంటోంది..

పెట్రోల్ ధరలు ఒక సామాన్య కుటుంబంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపితే, డీజిల్ ధరలు పరోక్షంగా ప్రభావం చూపింది. డీజిల్ పెరుగుదలతో ఆటో చార్జీలు పెరిగాయి. సరుకు రవాణా ఖర్చు పెరుగుతుంది కాబట్టి, సరుకుల ధరలూ పెరిగాయి. అన్నీ కలిపి కుటుంబ బడ్జెట్ పెరిగిపోయింది.. ఈ పరిస్థితుల్లో సామాన్య, పేదల బ్రతుకులు ఏ విధంగా తెల్లారుతాయో అర్థం కానీ పరిస్థితి నెలకొంది..

## ‘బ్యారేజీల నిర్మాణం’ మంత్రివర్గ ఆమోదం లేకుండానే

మొదటి పేజీ తరువాయి

బ్యారేజీల నిర్మాణం పూర్తయిన వెంటనే సమస్యలు గుర్తించినా బాగుచేయలేదని, నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యం వహించారని, నిర్మాణం, నాణ్యత తనిఖీ, డిజైన్లు ఇలా అన్నింటిలోనూ వైఫల్యాలు జరిగాయని, ప్రతి సందర్భంలోనూ ఉన్నతస్థాయి జోక్యం ఉందని ఘోష్ కమిషన్ వివరించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి కార్యాలయం కార్యదర్శిగా ఉంటూ కాళేశ్వరం పనులను పర్యవేక్షించిన స్మితా సభర్వాల్‌ను కమిషన్ తప్పుపట్టినట్లు సమాచారం. అప్పటి సీఎస్ సహా మరికొందరు ఐఏఎస్ అధికారుల పేర్లను కూడా కొన్ని అంశాల్లో ప్రస్తావించినట్లు తెలిసింది. సరైన ఇన్వెస్టిగేషన్స్ లేకుండానే బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక జరిగిందని, డిజైన్ల విషయంలో కూడా ఇంజినీర్లు ఒత్తిళ్లకు లోనయ్యారని పేర్కొన్నట్లు సమాచారం. ఈ విషయంలో నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీని కూడా తప్పుపట్టినట్లు తెలిసింది. పని పూర్తయి-నట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం, బ్యాంకు గ్యారంటీలు వెనక్కు ఇవ్వడం తదితర అంశాల్లో నిర్మాణ సంస్థతోపాటు అప్పటి ఈఎన్సీ(జనరల్) మురళీధర్‌ను కమిషన్ తప్పుపట్టినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ఈఎన్సీగా పనిచేసిన నల్లా వెంకటేశ్వర్లుపైనా కమిషన్ తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.

ఆర్థికాంశాలపై ‘కాగ్’ నివేదికలు, బ్యారేజీలు దెబ్బతినడంపై విజిలెన్స్, ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికల్లోని అంశాలను జస్టిస్ పీసీ ఘోష్ పలు సందర్భాల్లో ఉటంకించినట్లు తెలిసింది. సీకెంట్ ఫైల్ విధానాన్ని అమలు చేయడం, సరైన ఇన్వెస్టిగేషన్స్, భూభౌతిక పరీక్షలు చేయకపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమయ్యాయని, పియర్స్ పక్కకు జరగడానికి ఇది కూడా ఓ కారణమని నివేదించినట్లు సమాచారం. ఆర్థికపరమైన అంశాలను కూడా కమిషన్ సమగ్రంగా వివరించడంతోపాటు.. ఓ అండ్ ఎం, బ్యారేజీలకు నష్టం ఇలా అనేక అంశాల్లో తప్పులను ఎత్తిచూపినట్లు తెలిసింది. డిజైన్లలో ఉన్నతస్థాయి నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా జరిగిన నష్టాన్ని పేర్కొనడంతోపాటు.. విచారణలో ఇంజినీర్లు చెప్పిన అంశాలను జత చేసినట్లు తెలిసింది. ప్రాజెక్టు అంచనాలు పెరగడంపై కాగ్ నివేదికలోని అంశాలను కూడా పొందుపరిచారని సమాచారం. పరిపాలనపరమైన నిర్లక్ష్యం, ఆర్థికపరమైన అంశాల్లో లోపాలు, సాంకేతిక వైఫల్యాలు, ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి వ్యక్తుల జోక్యం గురించి వివరంగా నివేదించినట్లు తెలిసింది.

### కోల్‌కతా వెళ్లిన జస్టిస్ పీసీ ఘోష్

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ చేసిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ శు క్రవారం ఆయన స్వస్థలం కోల్‌కతాకు వెళ్లిపోయారు. గురువారం విచారణ నివేదికను ఆయన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసిన విషయం తెలిసిందే. గతేడాది మార్చి 14న బ్యారేజీల్లోని అవకతవకలపై విచారణకు ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ తుది గడువు జులై 31తో ముగిసింది.

### నివేదికపై చర్చకు 4న క్యాబినెట్ అత్యవసర భేటీ

కాళేశ్వరంపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై ఈ నెల నాలుగో తేదీన రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. ఇందుకోసం మంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. నివేదిక సుమారు 700 పేజీలు ఉండటంతో ముఖ్యాంశాలతో సారాంశాన్ని రూపొందించేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) కార్యదర్శి రఘునందన్‌రావు, న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతిలతో కూడిన ఈ కమిటీ.. నివేదిక సారాంశాన్ని మంత్రివర్గ సమావేశానికి అందజేస్తుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో నీటిపారుదలశాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌లు.. శుక్రవారం జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం కార్యాలయ ముఖ్యకార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్‌రాజ్ పాల్గొన్నారు.




తలసాని మాజీ ఓఎస్డీ ఇంట్లో ఈడీకి కీలక సమాచారం లభ్యం

మొదటి పేజీ తరువాయి

గొర్రెలను సరఫరా చేసినందుకు రావాల్సిన రూ.2.1 కోట్ల సొమ్మును ఇవ్వకుండా మోసగించారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో తొలుత గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. దీన్ని ప్రభుత్వం ఏసీబీకి బదిలీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే కల్యాణ్‌కుమార్ ఈ పథకం రికార్డుల్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడంపైనా హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2021 మార్చి నాటి కాగ్ ఆడిట్ నివేదికలోనూ ఎస్ఆర్‌డీఎస్‌లో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. లబ్ధిదారుల వివరాల రికార్డులు సరిగా లేకపోవడం, మృతులను లబ్ధిదారులుగా చూపడం, గొర్రెల రవాణాకు చెల్లించిన నిధుల రికార్డుల గల్లంతు, రవాణాకు వినియోగించినట్లు చూపిన వాహనాలు నకిలీవిగా తేలడం, గొర్రెల యూనిట్లకు నకిలీ ట్యాగ్‌ల కేటాయింపు... తదితర అక్రమాలను కాగ్ ఎత్తిచూపింది. కేవలం ఏడు జిల్లాల్లో పరిశీలన ద్వారానే రూ.253.93 కోట్లు స్వాహా అయినట్లు తేలింది. వీటన్నింటి ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఈడీ ఈ కుంభకోణం విలువ రూ.వెయ్యి కోట్లకు పైగానే ఉన్నట్లు ఆధారాలు సేకరించింది.

### బోగస్ విక్రేతలకు నిధుల మళ్లింపుపై ఆధారాలు

ఎస్ఆర్‌డీఎస్ కింద ఎంపికైన లబ్ధిదారుల కోసం గొర్రెలను కొనుగోలు చేసినట్లు చూపడం ద్వారా నిందితుల ముఠా ప్రభుత్వ నిధుల్ని కాజేసింది. గొర్రెల పంపిణీదారులకు ఆ నిధులిచ్చినట్లు చూపడం ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ గుర్తించింది. ఆ నిధుల్ని ఎవరెవరి ఖాతాలకు మళ్లించారనే అంశంపై కీలక సమాచారాన్ని రాబట్టింది. అంతకుముందు వీరెవరికీ గొర్రెల పంపిణీ లేదా విక్రయంలో అనుభవం లేదని గుర్తించడం గమనార్హం. దీన్నిబట్టి బోగస్ విక్రేతల్ని తెరపైకి తెచ్చి వారి ఖాతాలకు ప్రభుత్వ నిధుల్ని మళ్లించినట్లు ఈడీ అధికారులు నిర్ధారణకు వచ్చారు. అసలు గొర్రెలను పంపిణీ చేయకుండానే ఈ నిధుల్ని కాజేసినట్లు ఈడీ బృందాలు కీలకాధారాలను సేకరించాయి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy